# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 31 | శనివారం 01-02-2025 | పేజీలు : 12 | వెల-6


## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం కార్యక్రమాలలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



పెనుగొండ చీఫ్ బ్యూరో జనవరి 31 పల్లె వెలుగు

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనేందుకు పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలం పెనుగొండలో శ్రీ నగరేశ్వర, మహిషాసురమర్దిని శ్రీ వాసవికన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవస్థానంను మరియు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాంతి ధామ్ లను సందర్శించారు. తొలుత శ్రీ నగరేశ్వర, మహిషాసురమర్దిని శ్రీ వాసవికన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవస్థానంకు చేరుకున్న ముఖ్యమంత్రికి దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్ కె.సుబ్బారావు స్వాగతం పలుకగా, ఆలయ వేద పండితులు పూర?కుంభంతో మంత్రోచ్ఛారణాల మధ్య అంతరాలయానికి తోడ్కొని వెళ్ళగా శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ముఖ్యమంత్రి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు తొలుత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి వద్ద, అనంతరం శ్రీ నగరేశ్వర స్వామి, మహిషాసురమర్దిని అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాన్ని అందజేశారు.

వివరాలు 12లో

## సోనియా గాంధీ వ్యాఖ్యలపై స్పందించిన రాష్ట్రపతి కార్యాలయం

- అత్యున్నత వ్యక్తి గౌరవానికి భంగం వాటిల్లేలా సోనియా వ్యాఖ్యానించారని వ్యాఖ్య
- అలసిపోయారన్న కాంగ్రెస్ నేతల వ్యాఖ్యల్లో నిజం లేదన్న రాష్ట్రపతి కార్యాలయం
- భారతీయ భాష, యాసలతో పరిచయం లేకనే ఆ వ్యాఖ్యలు చేసి ఉంటారన్న రాష్ట్రపతి కార్యాలయం

వివరాలు 2లో




## కేసీఆర్‌ను రాఖీ సావంత్‌తో పోల్చిన రేవంత్ రెడ్డి!

- కేసీఆర్ బలంగా కొట్టడం కాదు, ముందు సరిగ్గా నిలబడటం నేర్చుకోవాలన్న రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిందని ఆగ్రహం
- ప్రజలు తిరస్కరించినా బుద్ధి రాలేదని విమర్శ

2లో




## ఇరిగేషన్ అధికారులపై ఆనం రామనారాయణ రెడ్డి ఆగ్రహం

- అమృతధార పథకం డీపీఆర్ ను సిద్ధం చేయడంలో విఫలమయ్యారన్న ఆనం
- హాఫ్ మైండ్ తో పని చేయవద్దని మండిపాటు
- వెంటనే సరైన డీపీఆర్ ఇవ్వాలని ఆదేశం

వివరాలు 2లో




# భూమికి బంధనాలు!



"జగన్ హయాంలో గంపగుత్తగా వందలకొద్దీ దరఖాస్తులు ఇచ్చేసి వేల ఎకరాలను నిషేధ జాబితా నుంచి తొలగించారు. ఇదో భారీ భూదందా! కూటమి సర్కారు వచ్చాక... ఆ భూములపై లావాదేవీలు నిలిపివేసింది. విచారణకు ఆదేశించింది. అయితే.. ఇది నాణేనికి ఒకవైపు మాత్రమే! ఈ క్రమంలో.. సామాన్యులకు చెందిన ఎకరం, అరెకరం కూడా బంధనాల్లో ఇరుక్కున్నాయి.

- సామాన్యుల భూములకూ లభించని విముక్తి
- జగన్ హయాంలో అడ్డగోలుగా 'ఫ్రీ హోల్డ్'
- నిషేధిత జాబితా నుంచి ఎడాపెడా తొలగింపు
- మూకుమ్మడి దరఖాస్తులతో భూములు స్వాహా
- అసైన్డ్ చట్ట సవరణతోనూ అదే దందా
- కూటమి సర్కారు రాగానే విచారణ
- నేడు చిన్న రైతుల భూమికీ చిక్కులు
- 7 నెలలుగా ఏటూ తేల్చని రెవెన్యూశాఖ
- రిజిస్ట్రేషన్‌లు నిలిచిపోయి నానా తిప్పలు
- సాగదీత సరికాదంటున్న నిపుణులు

-మిగతా 2లో

అమరావతి - చీఫ్‌బ్యూరో పల్లె వెలుగు

జగన్ హయాంలో అడ్డగోలుగా సాగిన 'నిషేధ భూముల' విముక్తి ఇప్పుడు చిన్న, సన్నకారు రైతులకూ కష్టం తెచ్చిపెట్టింది. జరిగిన అక్రమాలను సరిదిద్దే క్రమంలో... 'ఫ్రీ హోల్డ్' భూముల రిజిస్ట్రేషన్ల లావాదేవీలపై కూటమి సర్కారు నిషేధం విధించింది. నెలలు గడుస్తున్నప్పటికీ ఈ నిషేధం కొనసాగుతూనే ఉంది. దీంతో... సామాన్య రైతులూ ఇక్కట్లు పడుతున్నారు. రెవెన్యూ శాఖలో 'చుక్కల భూములు' (22ఏ జాబితాలో ఉన్నవి) ఓ ఎడతెగని సమస్య! అసైన్డ్ భూములతోపాటు ప్రభుత్వ భూములు, అనుమానాస్పద భూముల ను ఈ జాబితాలో చేర్చుతారు. భూములను నిషేధ జాబితా నుంచి తొలగించేందుకు నిర్దిష్ట విధానాన్ని అనుసరించాలి.

# త్వరలో దేశంలోనే అతిపెద్ద గోల్డ్‌హబ్



(మంగళగిరి-ప్రతినిధి పల్లె వెలుగు

రాష్ట్ర రాజధాని పరిధిలోని మంగళగిరి రూపురేఖలు మారుతున్నాయి. ఇప్పటికే ఎయిమ్స్, ప్రముఖ విద్యా సంస్థలు, పలు ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర సంస్థలు ఇక్కడ కొలువుదీరాయి. త్వరలో దేశంలోనే అతిపెద్ద గోల్డ్‌హబ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. దేశంలో నవీముంబైతో పాటు కోల్‌కతా, కోయంబత్తూరు వంటి నగరాల్లో ఇలాంటి జ్యూయలరీ పార్కులున్నాయి. వీటిలో ముంబైలోని జ్యూయలరీ పార్కు వ్యాపార రీత్యా అతిపెద్ద వాణిజ్య కేంద్రంగా వెలుగొందుతోంది. రూ.50 వేలకోట్ల పెట్టుబడులతో దాదాపు లక్షమందికి ఉపాధి కల్పిస్తోంది. ముంబైలోని జ్యూయలరీ పార్కుకు దీటుగా మంగళగిరిలో అతిపెద్ద జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్కు ఏర్పాటు చేయాలని మంత్రి నారా లోకేశ్ పట్టుదలగా ఉన్నారు. లోకేశ్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరిలో గోల్డ్‌హబ్ నిర్మాణానికి వేగంగా కసరత్తు చేస్తున్నారు. ఈ ప్రాంతంలో స్వర?కార వృత్తిదారులు గణనీయంగా ఉండడంతో ఆయన ఎన్నికల సమయంలో ఈ హామీ ఇచ్చారు.

- మంగళగిరిలో మినీ దుబాయ్!
- ముంబైకి దీటుగా ఏర్పాటుకు సన్నాహాలు..
- 60 ఎకరాల్లో జెమ్స్-జ్యూయలరీ పార్కు
- 12 వేలమంది స్వర?కారులకు ఉపాధి..
- లోకేశ్ సొంత ఖర్చులతో గోల్డ్‌స్మిత్ ఫౌండేషన్
- స్వర్ణ కారులకు డిజైన్లపై శిక్షణ.. అంతర్జాతీయ ప్రమాణాలతో ఆభరణాల తయారీ

-మిగతా2లో

# తిరుపతిలో నకిలీ మద్యం!



## రైల్వేకోడూరులో తీగలాగితే కదిలిన డొంక

- 30 లక్షల ముడి పదార్థాలు, యంత్రాలు సీజ్
- 6 లక్షల నగదు, 283 గ్రాముల బంగారం స్వాధీనం
- ఇద్దరు అరెస్టు..

-మిగతా2లో

తిరుపతి (నేరవిభాగం),నందిపత్రిక

ఇళ్లల్లో గుట్టుగా నకిలీ మద్యం తయారు చేస్తూ.. వాటిని బెల్ట్ షాపులకు తరలిస్తున్న ముఠా గుట్టును తిరుపతి, కడప జిల్లాల ఎక్సైజ్ అధికారులు రట్టు చేశారు. ఇద్దరిని అరెస్టు చేశారు. భారీగా ముడిపదార్థాలు, యంత్రాలను సీజ్ చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎక్సైజ్ డీసీ విజయశేఖర్ శుక్రవారం ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరులో 4రోజుల క్రితం భారీగా నకిలీ మద్యం పట్టుబడింది. ఈ ఘటనలో నిందితులైన అయ్యప్ప, వెంకటనారాయణను విచారించగా.. తిరుపతి నుంచి నకిలీ మద్యం తీసుకెళ్లి, బెల్టు షాపులకు సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. వారిచ్చిన సమాచారంతో దామినేడు ఇందిరమ్మ గృహాల్లోని బి బ్లాక్ 61వ నంబరు ఇంటి వద్ద 23 క్యాన్ల స్పిరిట్, నకిలీ లేబుళ్లు, 6,955 ఖాళీ బాటిళ్లు, నకిలీ మద్యం తయారు చేయడానికి వాడే సాచింగ్ మిషన్ సీజ్ చేశారు.

## చంద్రబాబు అధ్యక్షతన ముగిసిన టీడీపీ పొలిట్ బ్యూరో సమావేశం




- దాదాపు నాలుగున్నర గంటల పాటు జరిగిన సమావేశం
- పద్మభూషణ్ కు ఎంపికైన బాలకృష్ణ?కు అభినందనలు
- టీడీపీ సభ్యత్వాలను కోటి దాటించిన నారా లోకేశ్ కు అభినందనలు
- త్వరలో పార్టీ సంస్థాగత ఎన్నికలు జరపాలని నిర్ణయం
- నామినేటెడ్ పదవులపైనా చర్చ

2లో




## రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ల జాతర



రద్దీగా ఉండే రైల్వే స్టేషన్లు, బస్టాండ్లను తలపించేలా రాష్ట్ర వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ కార్యాలయాలు శుక్రవారం కిటకిటలాడాయి. రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన క్రయ విక్రయ దారులతో జాతరను తలపించాయి. ప్రభుత్వం

వివరాలు 2లో



## భూమికి 'భంధనాలు' !

జగన్ హయాంలో భూములు భోంచేసేందుకు 'నిషేధ జాబితా'ను కూడా వాడుకున్నారు. పదులు, వందల సంఖ్యలో దరఖాస్తులు సమర్పించేసి... భారీ స్థాయిలో నిషేధ భూములను సొంతం చేసుకున్నారు. రెవెన్యూ అధికారులు తూతూ మంత్రంగా పరిశీలన చేసి... భూములను 'ఫ్రీ హోల్డ్' చేశారు. ఇక... 2023లో ఏపీ అసైన్‌మెంట్ భూముల చట్టానికి కూడా జగన్ సవరణ చేశారు. అసైన్ చేసిన 20 ఏళ్ల తర్వాత వాటికి శాశ్వత యాజమాన్య హక్కులు కల్పిస్తూ జీవో 596ను ఇచ్చారు. దీని ప్రకారం ఏకంగా 9 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను ఫ్రీ హోల్డ్ చేశారు. ఇందులో 20 ఏళ్ల గడువు పూర్తికాని భూములనూ చేర్చారు. నాటి ప్రభుత్వంలో కీలక నేత లు, కొందరు అధికారులు భారీగా భూములు కొన్నారు. ఓ యజ్ఞంలా భూములను ఫ్రీహోల్డ్ చేయించారు.

**కూటమి వచ్చాక..** కూటమి ప్రభుత్వం వచ్చాక 'ఫ్రీ హోల్డ్'పై విచారణకు ఆదేశించింది. ఆ భూముల రిజిస్ట్రేషన్లను నిలిపివేసింది. అంటే... అవన్నీ నిషేధిత జాబితాలోకి వెళ్లినట్లే! రాష్ట్ర స్థాయిలో డిప్యూటీ కలెక్టర్లతో ప్రత్యేక బ ృందాలను ఏర్పాటుచేసి విచారణ చేయించారు. మూడు నెలల్లో విచారణ పూర్తిచేయాలని తొలుత ఆదేశించారు. గతేడాది నవంబరు నెలాఖరుకే ఈ విచారణ ముగిసింది. సగటున ఐదు లక్షల ఎకరాలను జీవో 596కి విరుద్ధంగా ఫ్రీ హోల్డ్ చే శారని, 25 వేల ఎకరాలను రిజిస్ట్రేషన్ చేశారని విచారణాధికారులు తేల్చారు. కానీ, అక్రమాలకు బాధ్యులెవరో రెవెన్యూశాఖ తేల్చలేదు. దీంతో అక్రమాలపై స్పష్టత లేకుండా పోయింది. నిజానికి అక్రమాలకు బాధ్యులెవరో గుర్తించడం రెవెన్యూశాఖకు కష్టమైన పనికాదు. కానీ రెవెన్యూ శాఖ ఈ విషయంలో నోరువిప్పడం లేదు. జగన్ హయాంలో జరిగిన అక్రమాలను సరిదిద్దాల్సిందే. భూముల దొంగల భరతం పట్టాల్సిందే. అయితే... అప్పట్లో 'ఫ్రీ హోల్డ్' చేసిన భూముల్లో సామాన్య రైతులవీ ఉన్నాయి. కూటమి సర్కారు నిర?యం కారణంగా ఇప్పుడు వారి భూముల రిజిస్ట్రేషన్లూ ఆగిపోయాయి. విచారణ సందర?ంగా తొలుత మూడు నెలలే ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్లు ఉండవని ప్రభుత్వం పేర్కొంది. కానీ, ఆ తర్వాత సెప్టెంబరులో ఒకసారి, అక్టోబరులో మరోసారి గడువు పెంచారు. నవంబరు, డిసెంబరులోనూ ఇలానే చేశారు. ఇప్పుడు ఏకంగా మరో మూడు నెలల పాటు రిజిస్ట్రేషన్లకు బ్రేకులు వేశారు. దీంతో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి. నిజానికి అక్రమాలను గుర్తించడం కోసమే రిజిస్ట్రేషన్లు ఆపారు. అధికారుల విచారణలో జీవో 596 ఉల్లంఘనలు బయటకొచ్చాయి. ఏ భూములను నిషేధిత జాబితా నుంచి అక్రమంగా తొలగించారో తేటతెల్లమైంది. వాటి వరకు రిజిస్ట్రేషన్‌లు నిలిపేయవచ్చు. కానీ, ఆ పనిచేయకుండా అందరికీ ఇబ్బంది కలిగేలా భూములన్నింటి రిజిస్ట్రేషన్ నిలిపివేయడంతో చిన్నకారు రైతులు ఆందోళన చెందుతున్నారు.

**ఇప్పటికైనా సరిదిద్దాలి!** "అక్రమాలు కనిపెట్టేందుకు రెవెన్యూశాఖకు ప్రభుత్వం 3నెలల గడువు ఇచ్చింది. రిజిస్ట్రేషన్‌లు నిలిపివేసింది. 7 నెలలవుతున్నా ఈ ప్రక్రియను కొలిక్కి తీసుకురాలేదు. రిజిస్ట్రేషన్ల నిలిపివేత గడువును పొడిగించడం సరికాదు. ఇది చిన్నకారు రైతులకు ఇబ్బంది. ప్రభుత్వం ఈ విషయంలో తక్షణమే ఓ నిర?యం తీసుకోవాలి'

## చంద్రబాబు అధ్యక్షతన ముగిసిన
## టీడీపీ పొలిట్ బ్యూరో సమావేశం

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన టీడీపీ పొలిట్ బ్యూరో సమావేశం ముగిసింది. టీడీపీ పొలిట్ బ్యూరో సమావేశం నాలుగున్నర గంటల పాటు సుదీరంగా సాగింది. పద్మభూషణ్ పురస్కారానికి ఎంపికైన నందమూరి బాలక ృష?కు పొలిట్ బ్యూరో అభినందనలు తెలిపింది. టీడీపీ సభ్యత్వాల సంఖ్య కోటి దాటడంపై పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కు కూడా పొలిట్ బ్యూరో అభినందనలు తెలిపింది. ముఖ్యంగా, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాకుండా ఆపారంటూ సీఎం చంద్రబాబును పొలిట్ బ్యూరో ప్రత్యేకంగా అభినందించింది. ఇక, త్వరలోనే పార్టీ సంస్థాగత ఎన్నికలు జరపాలని నేటి పొలిట్ బ్యూరో సమావేశంలో చర్చించారు. మే నెలలో టీడీపీ మహానాడు ప్లీనరీ జరగనుండగా, ఆ కార్యక్రమానికి ముందే పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని నిర?యించారు. నామినేటెడ్ పదవులపైనా నేటి సమావేశంలో లోతుగా చర్చించారు.

## తిరుపతిలో నకిలీ మద్యం!

మరోవైపు తిరుపతిలో ఉంటున్న కడప జిల్లా పింఛాకు చెందిన అన్నదమ్ములు చికెన్ శీను, మహేశ్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. వారు ఈ నకిలీ మద్యం తయారీ వెనుక ఉన్న కింగ్‌పిన్ వెంకటరమణ ఇంటిని చూపించారు. ఆ ఇంట్లో అధికారులు దాదాపు రూ.6 లక్షల నగదు, 283.95 గ్రాముల బంగారు నగలు స్వా?ధీనం చేసుకున్నారు

# త్వరలో దేశంలోనే అతిపెద్ద గోల్డ్‌హబ్

స్వర?కారులకు చేతినిండా పని ఉండేలా చేయడంతో పాటు ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తగిన చర్యలు చేపడతామని చెప్పారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తొలిరోజు నుంచే ఈ దిశగా కార్యాచరణ మొదలు పెట్టారు.

**60 ఎకరాల ఎంపిక** మంగళగిరిలోని తెనాలి రోడ్డు వెంబడి అక్షయపాత్ర భవన సముదాయానికి దక్షిణంగా ఆత్మకూరు ప్రాంత పరిధిలోకి వచ్చే భూముల్లో గోల్డ్‌హబ్ ఏర్పాటు చేయబోతున్నారు. ఆత్మకూరు సర్వే నంబర్లు 133, 134, 135, 136లలో ఉన్న ప్రభుత్వ ఖాళీ, ఎసైన్డ్ భూముల్లో జిల్లా అధికారులు సుమారు 60 ఎకరాలను ఎంపిక చేశారు. రెండు మూడు మాసాలలో జ్యూయలరీ పార్కు నిర్మాణ పనులను ప్రారంభించేందుకు అధికారులు సిద్ధం కావాలని మంత్రి లోకేశ్ ఇప్పటికే ఆదేశించారు. ఇక్కడ ఎక్కువగా ఉన్న చేనేత కార్మికుల కోసం మెగా హ్యాండ్లూమ్ పార్కు, స్వర?కార వ ృత్తిదారుల కోసం జ్యూయలరీ పార్కును ఏకకాలంలో నిర్మించే విధంగా లోకేశ్ అడుగులు వేస్తున్నారు. ప్రస్తుతం 12 వేలమంది స్వర?కార వ ృత్తిదారులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో జ్యూయలరీ పార్కును ఏర్పాటు చేస్తున్నారు. తరువాత దీనిని అంచెలంచెలుగా అతిపెద్ద గోల్డ్‌హబ్‌గా అభివ ృద్ధి చేస్తారు. రాబోయే రోజుల్లో మంగళగిరిలో ఓ మినీ దుబాయ్ ఆవిర?వించనుంది!

**ప్రత్యేకతలు ఏంటంటే...** మంగళగిరిలో ఏర్పాటు చేయనున్న గోల్డ్‌హబ్‌లో రత్నాలు, బంగారంతో కూడిన ఆభరణాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యంత నైపుణ్యంగా తయారు చేస్తారు. ఈ ఆభరణాలకు తరుగు కూడా చాలా తక్కువస్థాయిలోనే ఉంటుంది. సాధారణంగా వ ృత్తిదారులు, వ్యాపార సంస్థలు తరుగును పదిశాతంగా లెక్కిస్తుంటాయి. కానీ ఈ పార్కులో కొనుగోలుదారులకు తరుగు దాదాపు మూడు శాతంగా మాత్రమే ఉండే అవకాశముంది. ఇదో పెద్ద వెసులుబాటు కానుంది. ఇక్కడ ముక్కుపుడక నుంచి వడ్డాణం వరకు అన్నిరకాల మోడళ్లలో ఆభరణాలను చాలా తొందరగా తయారు చేయనున్నారు. ఇందుకు అవసరమైన అత్యాధునిక మిషనరీ అంతా పార్కులో అందుబాటులో ఉంటుంది. ఎన్‌ఏబీఎల్ గుర్తింపు పొందిన టెస్టింగ్ ల్యాబ్‌లతో సహా అవసరమైన సౌకర్యాలన్నీ ఉంటాయి. ఈ జ్యూయలరీ పార్కు నుంచి ఎగుమతులు కూడా అంతర్జాతీయస్థాయిలో ఉంటాయి. రాష్ట్రం నుంచే కాకుండా దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి కూడా పెద్ద పెద్ద జ్యూయలరీ షోరూమ్‌ల నుంచి భారీగా ఆర్డర్లు తీసుకుని సరికొత్త మోడళ్లలో అన్నిరకాల బంగారు, రత్నాలతో కూడిన ఆభరణాలను తయారు చేసి ఇస్తారు. అంతర్జాతీయ స్థాయిలో కొత్తగా వచ్చే అన్నిరకాల మోడళ్లను ఇక్కడి నిపుణులైన డిజైనర్లు రూపొందిస్తారు.

**ఏవేవి ఉంటాయంటే...** ఈ జ్యూయలరీ పార్కులో పరిపాలనా భవనం, హాల్‌మార్కింగ్ సెంటర్, గోల్డ్ వాల్ట్, సర్టిఫికేషన్ సెంటర్, లేజర్ ఎన్‌గ్రేవింగ్ సెంటర్, కో-ఆపరేటివ్ డిస్‌ప్లే సెంటర్, కేడ్‌తో కూడిన డిజైన్ సెంటర్, బిజినెస్ సెంటర్, ఇంపోర్ట్ అండ్ ఎక్స్‌పోర్ట్ నోడల్ ఏజెన్సీ, క్లియరింగ్ ఏజెంట్ ఆఫీసెస్, ఫైర్ స్టేషన్, సెక్యూరిటీ భవనం, డిస్పెన్సరీ, నీటి సరఫరా కేంద్రంతో పాటు ట్రీట్‌మెంట్ ప్లాంటు, ఎస్టీపీ, ఈటీపీ, సర్వీస్ బ్లాకు, ఇంటర్నల్ ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్, పైపులతో కూడిన గ్యాస్ బ్యాంకు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేస్తారు. అలాగే వివిధ మెగా షోరూమ్‌లకు చెందిన షాపులను కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తారు.

**స్వర?కారులకు శిక్షణ** ఈ జ్యూయలరీ పార్కు కోసం స్వర?కారులను ముందుగానే సిద్ధం చేయనున్నారు. మంత్రి లోకేశ్ సొంత ఖర్చులతో ఎల్ఎన్ గోల్డ్‌స్మిత్ ఫౌండేషన్ పేరిట ఓ సంస్థను స్థాపించి మంగళగిరిలోని స్వర?కారులందరికీ ఆధునిక డిజైన్ల తయారీపై శిక్షణ ఇప్పించబోతున్నారు. ఇందుకోసం నగరంలోని గౌతమబుద్ధ రోడ్డులో ఐదు అంతస్తుల భవనాన్ని అద్దెకు తీసుకున్నారు.

ఈ ఫౌండేషన్ కోసం గుంటి నాగరాజు, గాజుల శ్రీనివాసరావు, పడవల మహేశ్, మండవ హారికలతో డైరెక్టర్ల బ ృందాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఇందులో 77 మంది సభ్యులుగా ఉన్నారు. ఈ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 670 మంది స్వర?కారులకు ఉచితంగా శిక్షణ ఇస్తారు. పూర్తి చేసుకున్న వ ృత్తిదారులకు పని కల్పించే బాధ్యతను కూడా లోకేశ్ వ్యక్తిగతంగా తీసుకున్నారు. రాష్ట్రంలోని ప్రముఖ బంగారు నగల షోరూమ్‌ల నుంచి ఆర్డర్లను గోల్డ్‌స్మిత్ ఫౌండేషన్‌కు ఇప్పించేందుకు ఆయన క ృషి చేస్తున్నారు.

## కేసీఆర్‌ను రాఖీ సావంత్‌తో పోల్చిన రేవంత్ రెడ్డి!

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కొడితే బలంగా కొడతానని కేసీఆర్ అంటున్నారని, కానీ ఆయన ముందు సరిగ్గా నిలబడటం నేర్చుకోవాలని ఎద్దేవా చేశారు. "అసలు నువ్వు ఊగుతున్నావా? తూలుతున్నావా?" అని వ్యంగ్యంగా అన్నారు."నాకు, కేసీఆర్‌కు పోల్ పెడితే (సోషల్ మీడియాలో) ఆయనకే ఎక్కువ ఓట్లు వచ్చాయట. సల్మాన్ ఖాన్, రాఖీ సావంత్‌కు పోల్ పెడితే రాఖీకే ఎక్కువ ఓట్లు వస్తాయి. అంత మాత్రాన సల్మాన్ ఖాన్ స్టార్ కాకుండా పోతాడా?" అని వ్యాఖ్యానించారు. రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం సందర?ంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల రాష్ట్రంగా మార్చిందని ఆరోపించారు. రైతుబంధు ఇవ్వలేని పరిస్థితికి రాష్ట్రాన్ని తీసుకు వచ్చారన్నారు. ధనిక రాష్ట్రమంటూ అబద్ధాలు చెప్పి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ధ్వజమెత్తారు. కేసీఆర్‌లా మాట ఇచ్చి ఎగ్గొట్టేవాడిని కాదని, ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్నారు. దళితబంధు, రైతుబంధు ఎగ్గొట్టాడని విమర్శించారు. అబద్ధాలు చెప్పడం వల్లే కేసీఆర్ ఓడిపోయారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కేసీఆర్‌కు గుండు సున్నా ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఫాంహౌస్ లో కూర్చుని సోది చెప్పడం కాదని, కేసీఆర్‌కు దమ్ముంటే అసెంబ్లీకి రావాలని సవాల్ చేశారు. అసెంబ్లీకి వస్తే ఏ గ్రామంలో, ఏ రైతుకు ఎంత రుణమాఫీ చేశామో చెబుతామన్నారు. 14 నెలలుగా ఫాంహౌస్‌లో కూర్చొని గంభీరంగా చూస్తున్నానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కేటీఆర్, హరీశ్ రావులను మనపైకి వదిలాడని మండిపడ్డారు. ప్రజలు తిరస్కరించినా కేసీఆర్‌కు ఇంకా బుద్ధి రాలేదన్నారు. దమ్ముంటే అసెంబ్లీకి రావాలని, ఏబీసీడీ వర్గీకరణ చేద్దామన్నారు. కేసీఆర్ కాలం చెల్లిన వెయ్యి రూపాయల నోటు లాంటి వాడన్నారు. వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయానికి, జహంగీర్ పీర్ దర్గాకు రూ.100 కోట్ల చొప్పున ఇస్తామని చెప్పి మాట తప్పాడన్నారు. పాలమూరు ప్రాజెక్టును ఎండబెట్టాడని ఆరోపించారు.

## ఇరిగేషన్ అధికారులపై
## ఆనం రామనారాయణ రెడ్డి ఆగ్రహం

ఇరిగేషన్ అధికారులపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని అమ ృతధార పథకం ద్వారా 46 మండలాల్లోని గ్రామాలకు తాగునీరు అందించడం ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఈ పథకం కోసం రూ. 8,400 కోట్లను విడుదల చేసినట్టు తెలిపారు. అయితే అమ ృతధార పథకం కోసం డీపీఆర్ లు సిద్ధం చేయడంలో ఇరిగేషన్ అధికారులు వైఫల్యం చెందారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పష్టంగా లేని ప్రాజెక్ట్ రిపోర్టును ప్రభుత్వానికి అధికారులు ఇచ్చారని... ఇలాంటి ధోరణిని వెంటనే మార్చుకోవాలని అన్నారు. వెంటనే సరైన డీపీఆర్ ను ఇవ్వాలని చెప్పారు. హాఫ్ మైండ్ తో పని చేయవద్దని అన్నారు. అధికారులు ఇచ్చే రిపోర్ట్ పై రేపు తాను కేబినెట్ లో వివరించాల్సి ఉంటుందని చెప్పారు. సరిగ్గా లేని రిపోర్ట్ తో ప్రాజెక్ట్ పనులు మధ్యలోనే ఆగిపోతే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను సక్రమంగా వినియోగించుకోవాలని చెప్పారు.

## సోనియా గాంధీ వ్యాఖ్యలపై స్పందించిన
## రాష్ట్రపతి కార్యాలయం

పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసంగంపై కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలను రాష్ట్రపతి కార్యాలయం తప్పుబట్టింది. ప్రసంగం చివరికి వచ్చేసరికి రాష్ట్రపతి బాగా అలసిపోయారని, ఆమె మాట్లాడలేకపోయారని సోనియా గాంధీ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై రాష్ట్రపతి కార్యాలయం ఓ ప్రకటనను విడుదల చేసింది. భారత అత్యున్నత వ్యక్తి గౌరవానికి భంగం వాటిల్లేలా సోనియా గాంధీ వ్యాఖ్యానించారని రాష్ట్రపతి కార్యాలయం పేర్కొంది. ఈ ప్రసంగంపై కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలు దురద ృష్టకరమని తెలిపింది. కాంగ్రెస్ నేతలు మాట్లాడకుండా ఉండాల్సింది అని హితవు పలికింది. నిజాన్ని ఎవరూ దాచలేరని రాష్ట్రపతి కార్యాలయం చెప్పదలుచుకుందని, ప్రసంగం సమయంలో రాష్ట్రపతి అలసిపోయినట్లు కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యల్లో నిజం లేదని ఆ ప్రకటనలో తెలిపింది. ఆమె అలిసిపోయారనే మాటలు సరికాదని పేర్కొంది. అణగారిన వర్గాలు, మహిళలు, రైతుల కోసం మాట్లాడుతున్నప్పుడు ఆమెకు అలసట దరిచేరలేదని స్పష్టం చేసింది. రాష్ట్రపతి ప్రసంగంపై వ్యాఖ్యలు చేసిన నాయకులకు భారతీయ భాష, యాసలతో పరిచయం లేకపోయి ఉండవచ్చని పేర్కొంది. అందుకే వారికి రాష్ట్రపతి అలిసిపోయినట్లుగా అనిపించవచ్చని పేర్కొంది. రాజ్యాంగబద్ధంగా అత్యున్నత స్థానంలో ఉన్న వ్యక్తి గురించి ఇలాంటి వ్యాఖ్యలు దురద ృష్టకరమని పేర్కొంది. ఈ వ్యాఖ్యలు ఆమోదయోగ్యం కాదని తెలిపింది.

# రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ల జాతర

**రాష్ట్రవ్యాప్తంగా కార్యాలయాలు కిటకిట శుక్రవారం ఒక్కరోజే వేలల్లో రిజిస్ట్రేషన్లు**

**ఒక్క కాకినాడ జిల్లాలోనే 1,150 నమోదు**

**అన్ని జిల్లాల్లో వందలకొద్దీ... అర్ధరాత్రి వరకూ కొనసాగిన ప్రక్రియ**

**చాలాచోట్ల మొరాయించిన సర్వర్లు**

**నేటి నుంచి భూముల ధరలు, రిజిస్ట్రేషన్ చార్జీలు పెరగనుండటంతో జనం క్యూ**

**సర్కారుకు రూ.కోట్లలో ఆదాయం**



పెంచిన భూముల మార్కెట్ ధరలు శనివారం నుంచి అమల్లోకి రావడం, రిజిస్ట్రేషన్ చార్జీలు కూడా స్వల్పంగా పెరుగుతుండడంతో... శుక్రవారం భారీఎత్తున రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు బారులు తీరారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఒక్కరోజే వేల సంఖ్యలో రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఒక్క కాకినాడ జిల్లాలోనే 1,150 రిజిస్ట్రేషన్లు చేసినట్టు అంచనా. చాలాచోట్ల సర్వర్లు మొరాయించడంతో సందర్శకులు కొన్ని గంటలపాటు పడిగాపులు కాశారు. రాత్రి బాగా పొద్దుపోయే వరకు రిజిస్ట్రేషన్లు జరుగుతూనే ఉన్నాయి. రిజిస్ట్రేషన్ల శాఖకు కోట్లలో ఆదాయం వచ్చింది.

**కోస్తాంధ్రలో కిటకిట** గత రెండు రోజులుగా ఎన్టీఆర్, క ృష? జిల్లా వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు కిటకిటలాడాయి. విజయవాడ నగరంలో గాంధీనగర్, పటమట, గుణదల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు భారీసంఖ్యలో వచ్చారు. మధ్యాహ్నం 3.30 గంటలకు సర్వర్ నిలిచిపోయింది. సాయంత్రం 5.30 గంటల వరకు అందుబాటులోకి రాలేదు. పశ్చిమగోదావరి జిల్లాలోని 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో రిజిస్ట్రేషన్‌ల సంఖ్య రెట్టింపయ్యింది. రిజిస్ట్రేషన్ శాఖకు వారం రోజుల వ్యవధిలోనే రూ.14 కోట్లు వచ్చినట్టు అంచనా. బాపట్ల జిల్లాలో రాత్రి వరకు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద కొనుగోలుదారులు బారులు తీరారు. ప్రకాశం జిల్లాలో గురు, శుక్రవారాలలో దాదాపు 1,300 రిజిస్ట్రేషన్లు జరిగాయి.

**రాయలసీమలో రద్దీ** అనంతపురం జిల్లా పరిధిలోని 12 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో సాధారణ రోజుల్లో 180 నుంచి 200 వరకు రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. ధరల పెరుగుల నేపథ్యంలో శుక్రవారం ఒక్క రోజే 698 రిజిస్ట్రేషన్లు జరిగాయి. కర్నూలు జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో రిజిస్ట్రేషన్లు చేయించుకునేందుకు ఎగబడ్డారు.

**ఉత్తరాంధ్రలో జోరుగా** శ్రీకాకుళం జిల్లాలోని 13 సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో రాత్రి 8గంటల వరకు రిజిస్ట్రేషన్లు జరిగాయి. విశాఖ జిల్లాలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలన్నీ సందడిగా మారాయి. విజయనగరం జిల్లాలో ఉదయం నుంచి రాత్రి వరకు రిజిస్ట్రేషన్లు కొనసాగాయి. ప్రభుత్వం పెంచిన భూముల మార్కెట్ ధరలు శనివారం నుంచి అమల్లోకి రానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 16,997 గ్రామాలు.. మున్సిపాలిటీలు, పంచాయితీలతో 9054 వార్డులలో భూముల ధరలు పెరిగాయి. గ్రామీణ ప్రాంతాల్లో 158 గ్రామాలు, అర్బన్‌లో 145 వార్డులలో భూముల ధరలను ప్రభుత్వం తగ్గించింది. మరో 68 గ్రామాల్లో భూముల ధరల్లో ఎలాంటి మార్పులూ లేవు. వివరాలను శనివారం 10 గంటల నుంచి రిజిస్ట్రేషన్ల శాఖ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతారు.

## పోలవరం ప్రాజెక్టుకి 12 వేల కోట్లు
### రాష్ట్రపతి ప్రసంగంలో ప్రత్యేక ప్రస్తావన

**న్యూఢిల్లీ,** పోలవరం ప్రాజెక్టు సత్వర నిర్మాణానికి చంద్రబాబు ప్రభుత్వమే గాక.. కేంద్రంలోని మోదీ సర్కారు కూడా అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న విషయం మరోసారి వెల్లడైంది. ఈ ప్రాజెక్టును వేగవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అదనంగా రూ. 12వేల కోట్లు మంజూరు చేసినట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. శుక్రవారం పార్లమెంటు ఉభయ సభలనుద్దేశించి చేసిన ప్రసంగంలో ఆమె ప్రత్యేకంగా పోలవరం గురించి ప్రస్తావించారు. అలాగే కాశీ-తెలుగు సంగమం, కాశీ-తమిళ సంగమం, సౌరాష్ట్ర-తమిళ సంగమం వంటి సాంస్క ృతిక కార్యక్రమాలతో కేంద్రం దేశ సమైక్యతను ప్రోత్సహిస్తోందని పేర్కొన్నారు.



# కేంద్ర బడ్జెట్‌లో మనకెంత?

**ఏ శాఖకు ఎన్ని నిధులొస్తాయి?**

**నేటి మధ్యాహ్నంకల్లా వివరాలివ్వాలి**

**ప్రభుత్వ విభాగాలకు రాష్ట్ర ఆర్థిక శాఖ నిర్దేశం**

**అమరావతి,ప్రతినిధి పల్లె వెలుగు** కేంద్రం శనివారం ప్రవేశపెట్టే 2025-26 బడ్జెట్‌లో.. మన రాష్ట్రానికి ఏ మేరకు ప్రయోజనాలు లభిస్తాయో వివరాలు తెలియజేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ వివిధ ప్రభుత్వ శాఖలను ఆదేశించింది. సదరు బడ్జెట్‌లో ఏ శాఖకు ఎన్ని నిధుల వచ్చే అవకాశం ఉందో శనివారం మధ్యాహ్నం 3 గంటలకల్లా తమకు సమాచారమివ్వాలని ఉత్తర్వులిచ్చింది. సంబంధిత వివరాలను సీఎం చంద్రబాబుకు అందజేయాలని స్పష్టం చేసింది. బడ్జెట్లో రాష్ట్రానికి ప్రాధాన్యం లభిస్తుందని రాష్ట్రప్రభుత్వం ఆశిస్తోంది. నదుల అనుసంధానం, టెక్స్‌టైల్స్ పార్కుల ఏర్పాటుకు తోడ్పాటు లభిస్తుందని అంచనా వేస్తోంది. డిసెంబరు 20వ తేదీన ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆధ్వర్యంలో బడ్జెట్ సన్నాహక సమావేశంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్రానికి కొన్ని సాయాలను అభ్యర్థించారు. 'రాజస్థాన్‌లో నదుల అనుసంధానించడానికి సాయం ప్రకటించినట్లే ఆంధ్రలోనూ నదుల అనుసంధానానికి సాయం చేయండి. 2024-25 బడ్జెట్‌లో బిహార్, జార?ండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను అన్ని రంగాల్లోనూ అభివ ృద్ధి చేయడానికి కేంద్రం పూర్వోదయ ప్రాజెక్టును ప్రకటించింది. కోస్తాంధ్ర తుఫాన్లతో, రాయలసీమ ప్రాంతం కరువుతో అల్లాడుతుంటాయి. రాష్ట్రవిభజన వల్ల కూడా మాకు నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో పూర్వోదయ ప్రాజెక్టులో ఉన్న ఏపీకి కేంద్ర ప్రాయోజిత పథకాలన్నింటిలో 90 శాతం నిధులు కేంద్రమే ఇవ్వాలి. రోడ్లు, రేవులు, విమానాశ్రయాల నిర్మాణానికి సాయం చేయాలి. పీపీపీ ప్రాజెక్టులన్నింటికీ వయబులిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) భరించాలి.

విజయవాడ, విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టు నిర్మాణంలో కేంద్రమే వీజీఎఫ్ భరించాలి. కరువుతో ఎడారిలా మారిపోతున్న జిల్లాలకు జల్‌జీవన్ మిషన్, ఇతర ఇరిగేషన్ పథకాల ద్వారా కేంద్రం 90 శాతం, రాష్ట్ర 10 శాతం నిష్పత్తిలో నిధులు అందించాలి. ఏఐ, ఏవియేషన్ యూనివర్సిటీ, పునరుత్పాదక శక్తి వనరులపై పరిశోధనలు చేసే విశ్వవిద్యాలయాలకు ఒక్కొక్క ప్రాజెక్టుకు రూ.100 కోట్ల చొప్పున నిధులు కేటాయించాలి. రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాలకు గ్రాంట్ మంజూరు చేయాలి. చేనేత సామాజిక వర్గానికి చెందిన వారు ఎక్కువ సంఖ్యలో ఉన్నందున రాష్ట్రానికి 5 టెక్స్‌టైల్ పార్కులను మంజూరు చేయాలి' అని కోరారు.



# దేశంలోనే మొట్టమొదటిసారి ఈరోజు నుండి వాట్సాప్ గవర్నెన్స్ విధానాన్ని మన రాష్టంలో ప్రవేశపెడుతున్న విజినరీ లీడర్ సీఎం చంద్రబాబు నాయుడు గారు:-

## మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ ఎన్.రాఘువేంద్ర రెడ్డి గారు

మంత్రాలయంపల్లె వెలుగు ఆంధ్రప్రదేశ్ లో డిజిటల్ టెక్నాలజీ వినియోగంలో అగ్రకామిగా మార్చే దిశగా ఐటీ మరియు విద్య శాఖ మంత్రి నారా లోకేష్ గారు అడుగులు వేస్తున్నారు. 1995లో సీఎం గా ఉన్నప్పుడు "ఈ గవర్నెన్స్" 2025లో సీఎం గా ఉంటూ "వాట్సఅప్ గవర్నెన్స్" ఒక చరిత్రత్మాకం మొదటి దశలో 161 సేవలు ఈ నెంబర్ గల 9552300009 వాట్సాప్ లొ అందుబాటులో ఉంటాయి. దేశంలోనే మొదటిసారి వాట్సాప్ గవర్నెన్స్ విధానాన్ని రాష్ట్రంలో ఈరోజు నుండే ప్రవేశపెడుతున్నామని సర్టిఫికెట్ల కోసం పౌరులు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగే విధానానికి ఇక స్వస్తి పలకబోతున్నామని, అలాగే దేవాదాయ బుకింగ్, ఫిర్యాదు పరిష్కరణ,%ూూాజ%, ఎనర్జీ సేవలు,%జణహీూ% సేవలు రెవెన్యూ, ఆరోగ్య కార్డు,పోలీస్ శాఖ మరియు వివిధ సేవలు వాట్సాప్ లోనే చేసుకోవచ్చని మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్. రాఘువేంద్ర రెడ్డి గారు అన్నారు.అదేవిధంగా పౌరుల సమాచారం సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వాట్సాప్ ద్వారా సేవలందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 22నతో మెట కంపెనీ తో ఒప్పందం చేసుకుంది.ఆంధ్రప్రదేశ్లో డిజిటల్ టెక్నాలజీ వినియోగంలో అగ్రగామిగా మార్చే దిశగా ప్రభుత్వ మడుగులు వేస్తున్న తరుణంలో పాలనా ప్రభుత్వ సేవలను పౌరులకు వేగవంతంగా అందజేయడానికి ఈ విధానం సులభతరం కానుంది.ఈరోజు వాట్సాప్ గవర్నర్ సేవలను విద్యా మరియు ఐటీ శాఖ మంత్రి అధికారికంగా ప్రారంభించడం చాలా గొప్ప విషయం అంటూ మాట్లాడిన టీడీపీ ఇంచార్జ్ గారు..



# ఘనంగా వాసవి ఆత్మార్పణ దినోత్సవం వేడుకలు

### వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దంపతులు



బనగానపల్లె జనవరి 31పల్లె వెలుగు ఆర్యవైశ్యుల ఇలవేల్పైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు బనగానపల్లెలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చాక శ్రీవాసవి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారిచేయడంతో ప్రభుత్వం తరపున రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆయన సతీమణి శ్రీమతి ఇందిరమ్మలు పట్టణంలోని కొండపేట అమ్మవారి శాలకు వచ్చి అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా ఆర్య వైశ్య సంఘం పట్టణసంఘం శ్రీ వాసవి మహిళా సంఘం శ్రీ వాసవి యువజన సంఘం పెద్దలు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దంపతులకు శాలువతో సత్కరించి మెమెంటో అందజేశారు.



# ఇన్నోవేషన్ బ్రెయిన్ స్టార్మింగ్ ఎట్ వర్క్ ప్లేస్ పై అవగాహన సదస్సు







నంద్యాల ప్రతినిధి. జనవరి 30 . పల్లె వెలుగు ):ఇంజనీరింగ్ కళాశాలలో "స్టార్ట్-అప్, క్రియేటివిటీ, ఇన్నో వేషన్ బ్రెయిన్ స్టార్మింగ్ ఎట్ వర్క్ ప్లేస్ " అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "స్టార్ట్-అప్, క్రియేటివిటీ, ఇన్నో వేషన్ బ్రెయిన్ స్టార్మింగ్ ఎట్ వర్క్ ప్లేస్" అనే అంశంపై ఒక రోజు అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి బి. ఉమా మహేశ్వర రెడ్డి (డీజీఎమ్, రిటైర్డ్, బిఇఎల్, హైదరాబాద్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని డాక్టర్. సౌమ్య ,డీన్ ఆర్ డి సెల్ ప్రారంభించి, విద్యా ర్థులు కొత్త ఆలోచనలను అభివ ృద్ధి చేసుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. పరిశోధనాత్మ క ద ృక్పథం మరియు నూతన ఆవిష్క రణలు పరిశ్రమలో ముందంజలో ఉండేందుకు అవసరమని ఆమె పేర్కొన్నారు.

కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్. ఎం.వి. సుబ్రమణ్యం మాట్లాడుతూ, ఇంజనీరింగ్ విద్యార్థులకు సాంకేతికతతోపాటు స ృజనాత్మక ఆలోచనా విధానం కలగడం అవసరమని, అలాంటి కార్యక్రమాలు యువతకు గొప్ప ప్రేరణగా ఉంటాయని అన్నారు.ముఖ్య అతిథి బి. ఉమా మహేశ్వర రెడ్డి తమ అనుభవాలను పంచుకుంటూ, నూతన ఆవిష్కరణలు, పరిశ్రమ అవసరాలు, మారుతున్న టెక్నాలజీ ప్రపంచంలో ముందుకు సాగేందుకు ఏ విధమైన స్కిల్స్ అవసరమో విద్యార్థులకు స్పష్టంగా వివరించారు.ఆయన ప్రసంగం విద్యార్థులను సూర్తినిచ్చే విధంగా ఉండటమే కాక, ఎంతో ఆసక్తికరంగా సాగింది.ఈ కార్యక్రమంలో విద్యా ర్థులు, అధ్యా పకులు, విభాగాధిపతులు మరియు ఇతర ప్రతినిధులు ఉత్సా హంగా పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరింత పరిశోధనాత్మక ఆలోచనలకు దారి తీస్తాయని కళాశాల ప్రతినిధులు తెలిపారు.



# కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకై ఉత్తర్వులు

## -చంద్రబాబునాయుడు కి ధన్యవాదాలు తెలిపిన బొజ్జా దశరథరామిరెడ్డి

నంద్యాల ప్రతినిధి. జనవరి 31.పల్లె వెలుగుకర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు దిశగా మౌలిక వసతుల కల్పన కొరకు, హైకోర్టు శాశ్వత భవనాలకు కావలసిన భూమి ఏర్పాట్లకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం పట్ల రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి హర్షం వెలుబుచ్చారు. శుక్రవారం నంద్యాల సమితి కార్యాలయంలో ప్రభుత్వ ఉత్తర్వులను స్వాగతిస్తూ దశరథరామిరెడ్డి ఒక ప్రకటన విడుదల చేసారు.హైకోర్టు బెంచ్ కర్నూలులో ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి కార్యాచరణ చేపట్టడం పట్ల చంద్రబాబునాయుడు కి, మంత్రి ఫరూఖ్ కు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. అలాగే కర్నూలులో ఏర్పాటు చేసిన విద్యుత్ నియంత్రణ మండలి, ఏర్పాటు చేయదలచిన జాతీయ లా యూనివర్శిటీలను కర్నూలులోనే కొనసాగేటట్లుగా సానుకూల నిర?యం తీసుకోవాలని చంద్రబాబునాయుడుకు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా రాయలసీమ ప్రాజెక్టులకు సక్రమ నీటి నిర్వహణ కొరకు క్రిషా?నది యాజమాన్య బోర్డు కార్యాలయంను కర్నూలులో ఏర్పాటు చేసి రాయలసీమ ప్రాంతానికి న్యాయం చేయాలని ముఖ్యమంత్రికి దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# గండికోట పర్యాటక అభివ ృద్ధికి ప్రణాళికలు..!






## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆథిత్యానికి సిద్ధమవుతున్న ఒబేరాయ్ హొటల్స్ సంస్థ

కడప, చీప్ బ్యూరో జనవరి 31పల్లె వెలుగు ప్రపంచ పర్యాటక మ్యాపులో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న గండికోట పర్యాటక అభివ ృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తుండగా.. మరోవైపు ఒబేరాయ్ సంస్థ ఆతిధ్య సేవల కోసం సిద్ధమవుతోందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో గండికోట పర్యాటక అభివ ృద్ధిలో భాగంగా సుప్రసిద్ధ ఒబేరాయ్ హొటల్ నిర్మాణానికి సంబంధించి.. ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ నహర్ జీ, సంబంధిత ప్రాజెక్టు అభివ ృద్ధి ఏజెన్సీలతో కలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో అత్యంత ప్రాచీన చారిత్రక ప్రాచుర్యం పొందిన పర్యాటక ప్రాంతమైన "గండికోట పర్యాటక కేంద్రం"కు అతి చేరువలోనే.. జాతీయ రహదార్లు, రైలు మార్గం, విమానయాన రవాణా సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇన్ని సదుపాయాలతో భవిష్యత్తులో ప్రపంచ పర్యాటక రంగాన్ని శాసిస్తుందనడంలో అతిశయోక్తి లేదన్నారు. ఆ దిశగా ఇప్పటికే గండికోట డెవెలప్మెంట్ కమిటీని ఏర్పాటు చేసి అభివ ృద్ధి ప్రణాళికలు రూపొందించడం జరుగుతోందన్నారు. హెటల్జి మరోవైపు ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తూ.. అధునాతన, విలాసవంతమైన, ఉల్లాసభరితమైన సదుపాయాలతో.. స్టార్ హొటళ్ల సముదాయాన్ని ఏర్పాటు చేసేందుకు పర్యాటకం, హాస్పిటాలిటీ రంగంలో ప్రతిష్టాత్మకమైన ఒబేరాయ్ సంస్థ ప్రణాళికలు రూపొందించిందన్నారు. అందులో భాగంగానే ఆ సంస్థ ప్రతినిధులు, ప్రాజెక్టు కన్సల్టెంట్ ఏజెంట్లతో సమీక్షించడం జరిగిందన్నారు. ఒబేరాయ్ హొటల్స్ ఏర్పాటులో భాగంగా... ఆ సంస్థ చేపట్టే నిర్మాణాల వివరాలు, మౌలిక సదుపాయాలైన రోడ్లు, హెలిప్యాడ్, రిసార్ట్ భవనాలను నిర్మించనున్నారు. వీటితోపాటు.. పర్యాటకంలో ప్రత్యేక ఆకర్షణనిచ్చే వ్యూ పాయిట్స్, వివిధ రకాల క్రీడా ప్రాంగణాలు, జిమ్, స్విమ్మింగ్ ఫూల్, రెస్టారెంట్, చిల్డ్రన్ ప్లే జోన్, ల్యాండ్ స్కెపింగ్, లైటింగ్, సీటింగ్, లాంటి రిజర్వాయర్ లో వాటర్ జెట్టీలు, బోటింగ్ వంటి సదుపాయాల కల్పన కోసం రూపొందించిన ప్రణాళికలను.. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఒబేరాయ్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ వివరించారు. అనంతరం సంబందిత అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. జిల్లా కలెక్టర్ తో పాటు ఒబేరాయ్ హొటల్ (గ్రూప్స్) వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ నహర్ జి, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, జమ్మలమడుగు తహసీల్దార్ శ్రీనివాస రెడ్డి, ఏపీటిడిసి ఎస్.ఈ. ఈశ్వరయ్య, ఎస్టేట్ ఆఫీసర్ రాంప్రసాద్, జిల్లా టూరిజం అధికారి సురేష్ కుమార్, ఇరిగేషన్ అధికారులు, కన్సల్టెంట్స్ శివ, సాజిద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# వేల్పనూరు పి.ఎస్. ని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

వెలుగోడు జనవరి 31పల్లె వెలుగు వేల్పనూరు పి.ఎస్.ని నంద్యాల డి ఎం.హెచ్. వెంకట రమణ తనిఖీ చేశారు. శుక్రవారం ఆయన అటెండెన్స్ రిజిస్టర్, మూమెంట్ రిజిస్టర్, ఓ.పి రిజిస్టర్, కోల్డ్ చేయిన్ రిజిస్టర్ లను పరిశీలించారు. అదేవిధంగా డెలివరీస్ ఇంప్రూవ్ చేయమని ఎల్. సి.డి. సి. సర్వే, ఎన్. సి. డి. సి. డి. సర్వే ఆర్. బి. ఎస్. కే. డ్రై డే ఫ్రైడే పి.ఎం. జె. వై. కార్డ్స్ పై అన్ని వివరాలను అడిగి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జహీర్ వలి ( ఫీల్డ్ విజిట్ కోసం గుంతకందాల గ్రామములో ఉన్నారు.) డాక్టర్ ప్రణీత్, ఎం పి హెచ్ ఇ ఓ శ్రీనివాసులు, ల్యాబ్ టెక్నీషియన్ శ్యామ్, స్టాఫ్ నర్స్ అనిత, ఎం పి హెచ్ ఎ రామాంజనేయులు, మిగతా వైద్య సిబ్బందికీ తగు సలహాలు సూచనలను ఇవ్వడం జరిగింది.

# ఆంధ్రప్రదేశ్లోని పురాతన నగరం అమరావతి.

మంత్రాలయం జనవరి31 పల్లె వెలుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లాలో క ృషా?నది ఒడ్డున ఉన్న ఒక పురాతన నగరం. ఈనగరం క్రీస్తుపూర్వం 2వ శతాబ్దం నుండి క్రీస్తుశకం 3వ శతాబ్దం వరకు శాతవాహన సామ్రాజ్యానికి రాజధానిగా ఉండేది. ఈపట్టణమును ధాన్యకటకము అనేవారు. పంచారామాలలో ఒకటైన అమరేశ్వరాలయం పేరు మీదుగా అమరావతి పేరు వచ్చింది. గౌతమ బుద్ధుడు తన కాలచక్ర ప్రక్రియను అమరావతి లోనే బోధించాడు. నేడు ఈపట్టణం, అమరావతి స్తూపం, పురావస్తు మ్యూజియం వంటి ఆకర్షణల కారణంగా ఒక చక్కని పర్యాటక ప్రదేశంగా ప్రసిద్ధి కెక్కింది.



# నలంద విశ్వవిద్యాలయాన్ని ఎవరు స్థాపించారు..? హిందువులా లేక బౌద్ధులా...?

మంత్రాలయం జనవరి31పల్లె వెలుగు ప్రతినిధి) నలంద భారత దేశంలోని బీహార్లో 427 నుండి 1197 వరకు ఒక పురాతన ఉన్నత విద్యా కేంద్రం. నలంద 5వ శతాబ్దం ఏడిలో భారతదేశం లోని బీహార్లో స్థాపించ బడింది. ఈశాన్య భారతదేశంలో 427లో స్థాపించబడింది, ఈరోజు నేపాల్ యొక్క దక్షిణ సరిహద్దు సమీపంలో, ఇది 1197 వరకు ఉనికిలో ఉంది నలంద గుప్త చక్రవర్తులచే స్థాపించబడింది. నలందలోని విద్యార్థులందరూ మహా యానాన్ని అలాగే బౌద్ధమతం లోని పద్దెనిమిది (హీనయాన) శాఖల గ్రంథాలను అభ్యసించారు. వారి పాఠ్యాంశాల్లో వేదాలు, తర్కం, సంస్కృత వ్యాకరణం, వైద్యం మరియు సాంఖ్య వంటి ఇతర అంశాలు కూడా ఉన్నాయి. నలందా యొక్క తాత్విక సంప్రదాయం టిబెటన్ బౌద్ధమతంలో ప్రత్యేకించి ప్రభావం చూపింది. శిథిలావస్థలో ఉన్న నలంద విశ్వవిద్యాలయంలో సంస్కృతం ప్రాథమిక భాష. కాబట్టి అది సరైనసమాధానం. భారతదేశ 11వ రాష్ట్రపతి, %ూ%. పీ. జే. అబ్దుల్ కలాం గారు, మార్చి 28, 2006న బీహార్ విధాన్ మండల్ జాయింట్ సెషన్లో మాట్లాడుతూ నలంద విశ్వవిద్యాలయ పునరుత్థానానికి సంబంధించిన భావనను అందించారు. నలంద విశ్వవిద్యాలయం బిల్లు, 2010 ఆగస్టు 21, 2010న రాజ్యసభ ఆమోదించింది, మరియు లోక్సభ ఆగస్టు 26, 2010న ఆమోదించింది. సెప్టెంబర్ 21, 2010న బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించింది, ఇది చట్టంగా మారింది. లైబ్రరీ యొక్క తొమ్మిది మిలియన్ల నాటీ చేతివ్రాత, తాళపత్ర మాన్యుస్క్రిప్ట్లు ప్రపంచం లోనే బౌద్ధ జ్ఞానం యొక్క గొప్ప రిపోజిటరీ, మరియు దాని మూడు లైబ్రరీ భవనాలలో ఒకటి టిబెటన్ బౌద్ధ పండితుడు తారానాథచే తొమ్మిది అంతస్తుల భవనం మేఘాలలోకి ఎగురుతూ ఉన్నట్లున్న భవనంగా వరి?ంచారు.



# గుర్తింపు లేని నారాయణ పాఠశాలను సీజ్ చేయాలి

## పాఠశాల ముందు ధర్నా డిప్యూటీ డీఈవో గారికి వినతి పీ డీ ఎస్ యూ

**కర్నూలు పల్లె వెలుగు** గుర్తింపు లేని నారాయణ పాఠశాలను సీజ్ చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) జిల్లా ఉపాధ్యక్షుడు కె.రమణకుమార్ (ఎం ఎస్ ఎఫ్ )మైఖేల్ డిమాండ్ చేశారు. కర్నూల్ నగరంలో ఏ క్యాంప్ నందు నారాయణ పాఠశాల ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం డిప్యూటీ డీఈఓ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు రమణ కుమార్, మైఖేల్ మాట్లాడుతూ ప్రభుత్వ గుర్తింపు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ధనమే ధ్యేయంగా బహిరంగంగా అడ్మిషన్లు నిర్వహిస్తు విద్యార్థి తల్లిదండ్రులు మోసం చేస్తున్న నారాయణ పాఠశాలను సీజ్ చేయాలని, పాఠశాల యజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పాఠశాలలో బోధించే టీచర్లతో అడ్మిషన్ల పేరుతో వీధుల చుట్టూ తిప్పుతూ అధ్యాపకులు వేధిస్తున్నారని అన్నారు. 10 పరీక్షలు పూర్తికాకముందే అకాడమిక్ పూర్తికాకముందే అడ్మిషన్లు పేరుతో రంగురంగుల కరప్రత్రాలతో విద్యార్థి తల్లిదండ్రులు మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ జీవో 1,99 విరుద్ధంగా అక్రమ అడ్మిషన్లు, ఫీజుల దోపిడీ చేస్తున్నారని అన్నారు. కావున ఏ క్యాంప్ లో నారాయణ పాఠశాలను సీజ్ చేసి యజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సూర్య, రాము,అస్లాం, కిరణ్,మధు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విద్యాసంస్థల భవనాలను పూర్తిచేస్తాం

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి. జనవరి 31 . పల్లె వెలుగు :**బేతంచర్ల మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల, ఐటిఐ కాలేజీ, వాల్మీకి భవనం, ఎంఎస్ఎంఈ భవన యూనిట్లు, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పునరుద్ధరణ తదితర పనులు దాదాపు పూర్తి కావచ్చాయని అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు.శుక్రవారం బేతంచెర్ల మండలంలోని అసంపూర్తిగా ఉన్న భవనాలను కలెక్టర్ పరిశీలిస్తూ వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ 36 కోట్లతో నిర్మిస్తున్న బీసీ రెసిడెన్షియల్ పాఠశాల, ఐదున్నర కోట్లతో నిర్మిస్తున్న ఎంఎస్ఎంఈ భవన యూనిట్, ఏడున్నర కోట్లతో నిర్మిస్తున్న ఐటిఐ జూనియర్ కాలేజీ, రెండు కోట్ల నిర్మిస్తున్న బీసీ కమ్యూనిటీ వాల్మీకి భవనము, 80 లక్షలతో నిర్మిస్తున్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పునరుద్ధరణ పనులు పూర్తి దశకు చేరుకున్నాయని పెండింగ్లో ఉన్న బిల్లులను ప్రభుత్వానికి నివేదించి త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని కలెక్టర్ తెలిపారు. బీసీ రెసిడెన్షియల్ స్కూల్లో 148 టాయిలెట్లకు రన్నింగ్ వాటర్, త్రాగునీటి వసతి కల్పించామన్నారు, విద్యుత్ బిల్లులు పెండింగ్లో ఉన్నప్పటికీ విద్యార్థులకు ఎలాంటి ఆటంకం కలగకుండా విద్యుత్ కనెక్షన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులను ఆదేశించామన్నారు. పాఠశాలలో చదువుతున్న 441 మంది పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు ప్రతి విద్యార్థిని దత్తత తీసుకొని 100% ఉత్తీర?త సాధించేలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిశ్రమల మేనేజర్ జవహర్ బాబు తదితరులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.



## దిక్కుమొక్కు లేని చిన్నారులను చేరదీసి వారిని ప్రయోజకులుగా చేయడమే ఈ ఆకస్మిక తనిఖీలు

**కర్నూలు పల్లె వెలుగు** .....వీధి బాలల నిర్మూలనకై ఆకస్మిక తనిఖీలు వీధి బాలల దినోత్సవం సంధర్భంగా ఈ రోజు అనగా 31-01-2025 న కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి.లీలా వెంకట శేషాద్రి, శాశ్వత లోక్ అదాలత్ ఛైర్మన్ వెంకట హరినాథ్, డిప్యూటీ కమీషనర్ అఫ్ లేబర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, కర్నూలు అర్బన్ తహసీల్దార్ ఈ. వెంకట లక్ష్మి, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సెల్ యం. శివరామచంద్ర రావు, మహిళ పోలీస్ ఎస్. ఐ. రమణా రావు, సి.డబ్లు.సి.మెంబర్ వెంకట రాముడు వారి ఆద్వర్యంలో, వీధి బాలలను గుర్తించడానికి ప్రత్యక్షంగా కదం కదిపారు. సంబంధిత శాఖ అధికారులు, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రాజెక్ట్ మేనేజర్, జాతీయ బాల శ్రమ ప్రాజెక్ట్, కర్నూలు, జిల్లా ప్రొబేషనరీ అధికారి, కౌన్సెలర్, సివిల్ సొసైటీ వారు, పోలీసు, జువెనైల్ సంక్షేమం మొదలైన అధికారుల సహకారంతో కర్నూలు పట్టణంలో బృందంగా వెళ్ళి కొత్త బస్టాండ్, పాతబస్టాండ్, రాజ్ విహార్, రైల్వే స్టేషన్, చిల్డ్రన్ పార్క్, భూపాల్ కాంప్లెక్స్ మొదలగు ఏరియాలలో తనిఖీలు నిర్వహించారు. జిల్లాను బాలల స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దాడానికి సిబ్బంది అందరూ సమిష్టిగా పనిచేయాలని చెప్పారు. ఎవ్వరికైనా, ఎప్పుడైనా, ఎక్కడైనా వీధి బాలలు కనిపిస్తే లీగల్ సర్వీసెస్ టోల్ ఫ్రీ నెంబర్ 15100 లేదా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు తెలుపవలసినదిగా కోరుచున్నామని తెలియజేయడమైనది . ఈ కార్యక్రమంలో సంబందిత శాఖల వారందరూ పాల్గొనారు.



## గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించే విధంగా చర్యలు చేపట్టండి

### మహిళ, శిశు అభివృద్ధి వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్స్ శాఖల సెక్రటరీ ఏ.సూర్య కుమారి




**కర్నూలు, పల్లె వెలుగు** ...గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించే విధంగా చర్యలు చేపట్టాలని మహిళ, శిశు అభివృద్ధి వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్స్ శాఖల సెక్రటరీ ఏ.సూర్య కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు.. శుక్రవారం ఉదయం సునయన ఆడిటోరియంలో వివిధ ఐసిడిఎస్ అంశాల అమలు పై మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ వేణు గోపాల్ రెడ్డి తో కలిసి మహిళ, శిశు అభివృద్ధి వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్స్ శాఖల సెక్రటరీ ఐసిడిఎస్ సిడిపిఓ, సూపర్వైజర్ లతో సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా సెక్రెటరీ మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్ లోని పిల్లలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు మంచి పోషకాహారాలు అందిస్తున్నారన్నారు.. ఈ పోషకాహారం తీసుకోవడం వల్ల గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు రక్తహీనత, బరువు తక్కువ వంటి సమస్యలు తలెత్తకుండా ఉంటాయన్నారు.. కావున అంగన్వాడి సెంటర్ లలో ఉన్న టీచర్లు, హెల్పర్లు నిబద్ధతతో పనిచేసి గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లలకు పోషకాహారము సక్రమంగా అందజేయలన్నారు.. అదే విధంగా పోషకాహారమే కాకుండా చేతులను శుభ్రంగా ఉంచుకోవడం, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ఆరోగ్యంగా ఉండే విధంగా పలు సూచనలు ఎప్పటికప్పుడు వారికి తెలియజేస్తూ వారిని ఆరోగ్యంగా ఉంచే విధంగా సూపర్వైజర్లు, సిడిపివో లు సక్రమంగా బాధ్యత నిర్వహించాలన్నారు.. దేశంలో ఉన్న అంగన్వాడీ సెంటర్లలో కంటే మన రాష్ట్రంలో అంగన్వాడీ సెంటర్లలో మంచి పోషకాహారం అందించడం జరుగుతుందన్నారు.. చిన్నపిల్లల మెదడు 1000 రోజుల లోపల అభివృద్ధి చెందుతుందని, అంత లోపల పిల్లలకు సరైన పోషకాహారము అంగన్వాడీ కేంద్రాలలో అందించాలన్నారు..తల్లి విద్యావంతురాలు అయితే పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. బాల్య వివాహాలు, మేనరిక వివాహాలు, చిన్న వయసులోనే గర్భం దాల్చకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. ఆంధ్రప్రదేశ్ లో 1975వ సంవత్సరము నుండి ఐసిడిఎస్ కార్యక్రమాలు జరుగుతున్నావని, ప్రస్తుతానికి 50 సంవత్సరాలు పూర్తి అయినదన్నారు.. కావున రాష్ట్రంలో గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉండకుండా చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ను దేశంలో అగ్రగామిగా ఉండాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో 1975వ సంవత్సరము నుండి ఐసిడిఎస్ కార్యక్రమాలు జరుగుతున్నాయని, 50 సంవత్సరాలు నిండిన సందర్భంగా ఐసిడిఎస్ యొక్క కార్యక్రమాలు చాలా సక్రమంగా జరుగుతున్నప్పటికీ కొన్ని ప్రదేశాలలో పిల్లలు బరువు తక్కువగా, ఎత్తు తక్కువగా ఉండటం గర్భిణీ స్త్రీలు రక్తహీనత బాధపడటం వంటి సంఘటనలు ఇంకా చూస్తున్నామన్నారు... వీటిని వెంటనే తగ్గించే విధంగా ఐసిడిఎస్ సిబ్బంది సమిష్టిగా చర్యలు తీసుకొని చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీల ఆరోగ్యాలు బాగు ఉండే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. అనంతరం డైరెక్టర్ మండలాల వారీగా అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న త్రాగునీరు, టాయిలెట్స్, కరెంటు మొదలగు విషయాలపై మరియు పిల్లల ఎత్తు, బరువు, రక్తహీనత, గర్భిణీ స్త్రీల రక్తహీనత పోషకాహార సరఫరా మరియు పిల్లల ఆరోగ్య పరిస్థితుల అంశాల పై సమీక్ష నిర్వహించి వారు వెనుకబడిన విషయాలలో తగు సూచనలు ఇచ్చారు..జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు, బాలింతలు, చిన్న పిల్లలకు అందించే పోషకాహారం నాణ్యతగా ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. సమావేశంలో ఐసిడిఎస్ పిడి నిర్మల, సిడిపిఓలు సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు...





## ఘనంగా వాసవి ఆత్మార్పణ దినోత్సవం వేడుకలు..





**వెలుగోడు జనవరి 31 పల్లె వెలుగు** ఆర్యవైశ్యుల ఇలవేల్పైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు వెలుగోడు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చాక శ్రీవాసవి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారిచేయడంతో ప్రభుత్వం తరపున అన్నారపు శేషి రెడ్డి అమ్మవారి శాలకు వచ్చి అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వారితోపాటు లాలం సుధాకర్ బలుసా రాము మాజీ సర్పంచ్ కలాం మండ్ల శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పనిప్రదేశంలో నాలుగు గంటలు కచ్చితంగా ఉండాలి.

### -రెండు సార్లు ఫోటోలు దిగకపోతే గైహాజరైనట్లే



**కొత్తపల్లి : జనవరి 31 పల్లె వెలుగు** ఉపాధి హామీ పథకంలో ప్రతి రోజు పనులు చేసే వేతనదారులు పనిచేసే ప్రదేశంలో కచ్చితంగా నాలుగు గంటలు ఉండాలని ఎంపీడీఓ మేరి సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామ శివారుల్లో జరుగుతున్న ఉపాధిహామీ పథకం పనులను పరిశీలించారు. ముందుగా కూలీల మస్టర్లను తనిఖీ చేశారు. కూలీలకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి వేతనదారు పని చేసిన తర్వాతా పూర్తిగా నాలుగు గంటలు పనిప్రదేశంలో ఉండాలన్నారు. అదేవిధంగా ఉదయం మొదటిఫోటో. మధ్యాహ్నం రెండవ ఫోటో రెండుసార్లు ఫోటోలు దిగకపోతే ఆరోజు పనులకు హాజరు కానేట్లేనన్నారు. కూలీలు నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు చేయాలని సూచించారు. కొత్త జాబుకార్డు పొందదలచిన వారు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. పాతవాటిలో చేర్పులు, మార్పులు చేసుకొవాలనుకుంటే ఆర్జీపెట్టుకోవాలన్నారు. మస్టర్ల హాజరు వేయుటలో మేటిలు తప్పులు దొర్లకుండా చూసుకోవాలని హెచ్చరించారు. జాబుకార్డు కలిగి అడిగిన ప్రతి ఒక్కరికి పనులు కల్పిస్తామని చెప్పారు. ఆమె వెంట ఏపీఓ హరికృష?, ఇన్చార్జీ ఈఓ ఆర్టీ పార్థసారథి. ఫీల్డ్ అసిస్టెంట్ కళ్యాణ్ కుమార్ ఉన్నారు.



## మహేంద్ర జొన్నలు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయండి

### భూమా బ్రహ్మానందరెడ్డి మండల తెలుగుదేశం పార్టీ ఇంచార్జి



**దొర్నిపాడు జనవరి 31 పల్లె వెలుగు** దొర్నిపాడు మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న రైతులు పండించిన మహేంద్ర జొన్నలను ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని దొర్నిపాడు మండల తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి భూమా బ్రహ్మానంద రెడ్డి కోరారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొర్నిపాడు మండలంలో వ్యవసాయ అధికారులు తెలిపిన సమాచారం మేరకు మండలంలో సుమారు 5400 ఎకరాల్లో మహేంద్ర జొన్న పంట సాగు చేసినట్లు ఆయన తెలిపారు, రైతులు పండించిన పంటను ఇండ్లలో నిల్వ ఉంచుకోవడానికి సరైన వసతులు లేక ఇబ్బందుల కు గురవుతున్నారు అన్నారు, ప్రభుత్వము కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల రైతులకు అదనంగా వచ్చే బాడుగ సంచుల ఖరీదు ,హమాలి కూలి ఇతరత్రా ఖర్చులు కలిసి వస్తాయన్నారు, కనుక మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లో ఉన్న రైతు భరోసా కేంద్రాల యందు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు రైతులను ఆదుకునే విధంగాప్రభుత్వం మద్దతు ధరగా 3500 నిర?యించి రైతులు పండించిన మహేంద్ర జొన్నలను కొనుగోలు చేయాలని ఆయన కోరారు

## నేడే పింఛన్ల పంపిణీ... ఎంపీడీఓ .

**జూపాడుబంగ్లా జనవరి31:పల్లె వెలుగు** జూపాడుబంగ్లా మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వృద్ధాప్య ,వితంతు,వికలాంగుల పెన్షన్లను ఫిబ్రవరి ఒకట వ తేదీన పంపిణీ చేస్తున్నట్లు జూపాడుబంగ్లా ఎంపీడీఓ డి.గోపికృష? తెలిపారు. మండలంలోని 12 గ్రామపంచాయతీలో ఉన్నటువంటి అర్హులైన పెన్షన్ దారులు 4939 మందికి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పెన్షన్ల పంపిణీ ప్రభుత్వ అధికారు లు 100 మంది అధికారులు, 185 క్లస్టర్లుగా విభజించి రూ 2,10,39, 500ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.



# రోడ్డు భద్రతపై విద్యార్థులకు క్విజ్ కార్యక్రమం..





## అవగాహన కల్పించిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కాసుల. శ్రీనివాసరావు.

**మద్దిపాడు. జనవరి 31 . పల్లె వెలుగు** మద్దిపాడు జడ్పీహెచ్ఎస్‌లో పాఠశాలలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కాసుల. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై విద్యార్థులకు క్విజ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిదంగా రోడ్డు భద్రతపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఐ కాసుల శ్రీనివాసరావు మాట్లాడుతూ వాహనాలు నడిపే సమయం లో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని. రోడ్డు భద్రతా నియమాలను తూచా తప్పకుండా పాటించాలని మరియు అధిక వేగంతో ద్విచక్ర వాహనాలను నడపి ప్రమాదాన్ని కొనితెచ్చుకోకూడదని మిమ్మల్ని మీ భవిష్యత్తును నమ్ముకుని మీ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని వారి యొక్క శ్రమను వ్రృథా కానివ్వకుండా చక్కటి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు పొదుపు మహిళలు ధర్నా




**పత్తికొండ. జనవరి 31 . పల్లె వెలుగు** కర్నూలు జిల్లా పత్తికొండ పట్టణంలో పొదుపు మహిళల సమావేశం నిర్వహించి వి.ఏ.ఓ లను నియమించాలి అని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. పత్తికొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు పొదుపు మహిళలతో నిరసన ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలోని పొదుపు గ్రూపుల్లో అవినీతి అక్రమాలకు పాల్పడిన ఏపిఎమ్ , సిసి లను సస్పెండ్ చేసి, గ్రామైక్య సంఘాల మీటింగ్ ను ఏర్పాటు చేసి మహిళల అభిప్రాయాలని సేకరించి వారి అభిప్రాయాన్ని తీర్మానం చేసి వి.ఏ.ఓ లను నియమించాలని, స్థానికంగా కొన్ని సంవత్సరాల నుంచి పొదుపు చేసుకుంటూ పొదుపు గ్రూపుల్లో ఉన్నటువంటి స్థానిక మహిళలను మాత్రమే వి.ఏ.ఓ లుగా నియమించాలని డిమాండ్ చేశారు. జిల్లా మెప్మా అధికారులు పొదుపు మహిళలతో సమగ్ర విచారణ జరిపించి నియమ నిబంధనల ప్రకారం విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్ లుగా పొదుపు మహిళలను మాత్రమే నియమించాలనే నిబంధనలను తుంగలో తొక్కి అధికారులను తప్పుదోవ పట్టించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. లేని పక్షంలో మహిళా ఐక్య వేదిక మహిళల ఆత్మగౌరవ హక్కుల పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా ఐక్య వేదిక జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధా పొదుపు గ్రామైక్య సంఘాల లీడర్లు లలితా బాయి, కె.డి. లలిత, వరలక్ష్మి , మరియు పొదుపు మహిళలు వరలక్ష్మి,రేష్మ,రంగమ్మ, సుకన్య, ఆదిలక్ష్మి, ముంతాజ్ ,ఉరుకుందమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులను పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి






**కడప చీఫ్ బ్యూరో జనవరి 31: పల్లె వెలుగు** జిల్లాలోని పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని లా ఆఫీసర్స్,రెవెన్యూ అధికారుల ను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని బోర్డ్ రూమ్ హాల్లో పెండింగ్ కేసులపై లా ఆఫీసర్స్ తో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు,లా ఆఫీసర్స్,ఆర్డీవోలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... జిల్లాలో వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారం పై ప్రత్యేక ద్రృష్టి పెట్టాలన్నారు. తాహసిల్దార్ల స్థాయిలో పెండింగ్లో ఉన్న కేసుల వెంటనే సమీక్ష చేయాలని ఆర్డీవోలను ఆదేశించారు. కేసులకు సంబంధించి పూర్తి ప్రణాళికలు సిద్ధం చేసుకుని అందుకు అనుగుణంగా లా ఆఫీసర్స్ తో సమన్వయం చేసుకుంటూ పని చేయాలన్నారు. ప్రతినెల చివరి శుక్రవారం అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కడప ప్రభుత్వ ప్లీడర్ శివశంకర్ రెడ్డి, ప్రొద్దుటూరు అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్ పవన్ కుమార్ రెడ్డి, బద్వేల్ అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్ సూర్యనారాయణ రెడ్డి, మైదుకూరు అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్ నరసింహ శర్మ, బద్వేల్ ఆర్టీవో చంద్రమోహన్, పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, జమ్మలమడుగు ఆర్డిఓ సాయిశ్రీ, కలెక్టరేట్ సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జూపాడు బంగ్లా ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి... డాబీ వెంకటరమణ.



**జూపాడు బంగ్లా ,జనవరి 31 పల్లె వెలుగు** మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని ప్రభుత్వ వైద్యశాలను జిల్లా వైద్య అధికారి డాక్టర్ వెంకటరమణ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక వైద్యాధికారి డాక్టర్ గంగాధర్ ను మండలంలోని వివిధ గ్రామాలలో జరుగుతున్న కుష్టు సర్వే గురించి అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని లేని పక్షంలో చర్యలు తీసుకోబడునని సిబ్బందిని హెచ్చరించారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు ఆదేశించిన సర్వేలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. సర్వేల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని అన్నారు. గ్రామాలలోని సబ్ సెంటర్లలో ఏఎన్ఎంలు సకాలంలో విధులకు హాజరై ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాముడు, పర్యవేక్షకులు విజయ లక్ష్మమ్మ, టెక్నీషియన్ చెంచన్న, జిల్లా అదనపు నిర్వహణ అధికారి శారద, పాల్గొన్నారు.



# ఏపీలో గవర్నన్స్ ప్రపంచానికే రోల్ మోడల్

**-వాట్సప్ గవర్నెన్స్ లాంటి ఆలోచన నారా లోకేష్ మదిలో పుట్టిన వినూత్న ఆలోచన**

**-సీఎం చంద్రబాబుకి, మంత్రి లోకేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు**

**-ఈ సేవల ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ**

**-వాట్సప్ గవర్నెన్స్ ని సద్వినియోగం చేసుకోవాలనీ ప్రజలను కోరిన మంత్రి ఎన్ఎండి ఫరూక్**




**నంద్యాల ప్రతినిధి. జనవరి 31 . పల్లె వెలుగు** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో ఏపీలో సుపరిపరిపాలన విధానం ప్రపంచానికే రోల్ మోడల్ గా మారుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. రాష్ట్రంలో వాట్సప్ గవర్నెన్స్ ప్రారంభించిన నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడుకి , మంత్రి నారా లోకేష్ కి మంత్రి ఫరూక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గతంలో ప్రజల వద్దకే పాలన తెచ్చామని గొప్పలు చెప్పుకున్న వైసిపి నాయకులు చిన్న సమస్యను కూడా పరిష్కరించలేకపోయారన్నరు. ప్రజల సమస్యల కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు తప్ప ప్రజలకు జరిగిన ప్రయోజనం లేదన్నారు. ప్రజల ఎదుర్కొంటున్న కష్టాలపై ఎన్నో అంశాలు టీడీపీ యువ నాయకుడు నారా లోకేష్ గారికి యువగళం పాదయాత్ర ద్వారా తెలిశాయన్నారు. అందుకే అప్పట్లోనే తట్టిన వినూత్న ఆలోచనే ఇలాంటి గవర్నెన్స్ తీసుకురావాలని మంత్రి నారా లోకేష్ బాబు కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలకు శ్రీకారం చుట్టిందన్నారు. దేశంలోనే తొలిసారిగా ఇలాంటి వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చిన ఏపి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు , డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మంత్రి నారా లోకేష్ ఆలోచనతో ఈ విధానం ద్వారా ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయన్నారు. తొలివిడతలో దేవాదాయ, విద్యుత్, ఆర్టీసీ , రెవెన్యూ, అన్నక్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపాల్ శాఖల్లో 161 సేవలు అందించనున్నట్టు చెప్పారు. దీని ద్వారా వేగంగా పౌరసేవలు, పారదర్శకత, జవాబుదారీతనంలో భాగంగా వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందన్నారు. రెండో విడతలో వాట్సాప్?లో 360 సేవలను అందుబాటులో ఉంచుతారన్నారు. ప్రజలు గతంలోగా ఏదైనా సర్టిఫికెట్ కావాలంటే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పొందవచ్చున్నారు. ప్రతి సర్టిఫికెట్ పైన క్యూఆర్ కోడ్ ఉంటుందని.. వాట్సాప్ గవర్నెన్స్ తో ఎక్కడా నకిలీకి ఆస్కారం ఉండదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సేవల్ని 9552300009 వాట్సాప్ నెంబర్ ద్వారా ప్రజలు అన్ని సేవలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు.

# శ్రీగిరి మల్లన్న హుండీ ఆదాయం



**శ్రీశైలం జనవరి 31 పల్లె వెలుగు** శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 2,59,68,400/-నగదు రాబడిగా లభించింది. ఈ హుండీ ఆదాయాన్ని భక్తులు గత 22 రోజులలో (09.01.2025 నుండి 30.01.2025 వరకు) సమర్పించడం జరిగింది. ఈ నగదుతో పాటు 64 గ్రాముల 200 మిల్లీగ్రాముల బంగారం, 3కేజీల 170 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా యుఎస్ఏ డాలర్లు- 590, చైనా యువాన్స్- 100, సౌదీ అరేబియా రియాల్స్ 5, కువైట్ దినార్సు - 2, కెనడా డాలర్లు- 10, యూఏఈ దిర్హమ్సు 1090, సింగపూర్ డాలర్లు -14, ఖత్తారు రియాల్స్ - 1, యూరోస్ - 5, మలేషియా రింగిట్స్ - 23, యూకే ఫౌండ్స్ - 45, ఆస్ట్రేలియా డాలర్లు %--% 240, రష్యా రూబెల్స్ -30 మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమములో దేవస్థానం అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

## నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు



**కర్నూలు పల్లె వెలుగు ...** నగరంలో పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అన్నారు. శుక్రవారం వెంకటరమణ కాలనీ, వీనస్ కాలనీ, అశోక్ నగర్ ప్రాంతాల్లో పలు పారిశుద్ధ్య సమస్యల ప్రదేశాలను కమిషనర్ అధికారులతో కలిసి పరిశీలించారు. అంతకన్నా ముందు పాతబస్తీలో వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, ఖడక్‌పూర కాలనీల్లో పారిశుద్ధ్య పనులను, అలాగే వెంకటరమణ కాలనీ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌కు సంబంధించి పంప్‌హౌస్ నందు సిసి డ్రైనేజీ కాలువ నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో తొలి ప్రాధాన్యత మౌలిక వసతుల కల్పనకు ఇస్తున్నామని, ప్రజాప్రతినిధులు, ప్రజా ఫిర్యాదుల అభ్యర్థనల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. మెరుగైన పారిశుద్ధ్య పనులను నిర్వహించడానికి, ప్రజల సహకారం సైతం అవసరమన్నారు. రహదారులు, మురుగు కాలువల వంటి నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాజేశ్వర్ రెడ్డి, ఎంఈ శేషసాయి, డిఈఈ గంగాధర్, ఏఈలు నాగజ్యోతి, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.



# శాప్ చైర్మన్ ను ఘనంగా సన్మానించిన నంద్యాల తెలుగుదేశం పార్టీ నాయకులు




**నంద్యాల ప్రతినిధి. జనవరి 31 .పల్లె వెలుగు .** నంద్యాలకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ (శాప్) చైర్మన్ రవి నాయుడు ని టిడిపి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్ ఆధ్వర్యంలో నంద్యాల తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది





**పెనుగొండ చీఫ్ బ్యూరో జనవరి 31 పల్లె వెలుగు** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెనుగొండ అగ్రికల్చర్ మార్కెటు కమిటీ యార్డులో ఏర్పాటు చేసిన హేలిఫ్యాడ్ నందు ఉదయం 11:53 నిమిషాలకు చేరుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఘనస్వాగతం పలికిన వారిలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు, జిల్లా పరిషత్తు చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ, శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, పులపర్తి రామాంజనేయులు, బొలిశెట్టి శ్రీనివాస్, బొమ్మిడి నాయకర్, ఆరిమిల్లి రాధాక ృష?, రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, రాష్ట్ర ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఏపీ ఎస్ సిపిసి చైర్పర్సన్ పీతల సుజాత, మాజీ పార్లమెంటు సభ్యురాలు తోట సీతా రామలక్ష్మి, మాజీ శాసన మండలి సభ్యులు అంగర రామ్మోహన్, మాజీ శాసన సభ్యులు బండారు మాధవ నాయుడు, ముళ్ళపూడి వెంకటక ృషా?రావు, జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు ఐనంపూడి శ్రీదేవి, సర్పంచి నక్కా



శ్యామల సోనీ, తదితరులు పాల్గొన్నారు

# అన్నా క్యాంటీన్లలో నాణ్యమైన ఆహారం అందించండి.

### కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 31 పల్లె వెలుగు** నగరంలోని అన్నా క్యాంటీన్లలో నాణ్యమైన ఆహార పదార్థాలు ప్రజలకు అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం ఈఎస్ఐ హాస్పిటల్ వద్ద ఉన్న అన్నా క్యాంటీను కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడికి వచ్చిన ప్రజలతో మాట్లాడారు. రోజూ ఎంతమంది వస్తున్నారు? ఎన్ని టోకెన్లు ఇస్తున్నారు? ఆహార పదార్థాలు సకాలంలో వస్తున్నాయా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ప్రజలకు మరుగుదొడ్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. నగరపాలక సంస్థ అధికారులు, సచివాలయం సిబ్బంది ప్రతి నిత్యం అన్నా క్యాంటీన్లు పరిశీలించి ప్రజలకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని, ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని ఆ సౌకర్యాలు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఏవైనా అవకతవకలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరించారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండలో అపూర్వ ఘన స్వాగతం







## బిసిలో అన్ని కులాల వారికి రాజకీయాలు నేర్పించి, చట్టసభలో పదవులు ఇచ్చిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుకే దక్కుతుంది.

# తుడా లేఔట్లలో అన్ని సౌకర్యాలు కల్పించండి.

### తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య







**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 31 పల్లె వెలుగు** తిరుపతి పట్టణాభివ ృద్ధి సంస్థ ఆధ్వర్యలో ఏర్పాటు లేఔట్లలో ప్రజలకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. తుడా ఆధ్వర్యంలో సూరప్పకశం, నగరి వద్ద ఏర్పాటు చేసిన లేఔట్లను, నగరి, రేణిగుంటలలోని పార్కులను శుక్రవారం ఇంజినీరింగ్, ప్లానింగ్ అధికారులతో కలిసి ఉపాధ్యక్షులు పరిశీలించారు. ఈ సందరరేగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తుడా లేఅవుట్లలో ప్రజలకు అవసరమైన రోడ్లు, విద్యుత్, నీటి సౌకర్యం పక్కగా ఉండేలా చూడాలని అన్నారు. అలాగే లేఅవుట్లలో ఉన్న మొక్కలు తొలగించి బాగా ఉండేలా చూడాలని అన్నారు. నగరి లోని లేఔట్ చుట్టూ ప్రహరీ గోడ, రోడ్డు పక్కన లేఔట్ తెలిసేలా ఆర్చిని ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పార్కుల్లో ఎండిన మొక్కలు తొలగించి, నూతనంగా మొక్కలు నాటాలని అన్నారు. పార్కులను సుందరీకరణ చేసి, మొక్కలు ఎండి పోకుండా నీరు పెట్టాలని అధికారులను ఆదేశించారు. రేణిగుంట లోని పార్కు సుందరీకరణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ క ృషా?రెడ్డి, సిపిఓ దేవికుమారి, డి.ఈ.భాష, ఉద్యానవన శాఖ అధికారి మాలతి, సర్వేయర్ దేవానంద్, తదితరులు ఉన్నారు.





### బిసిలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత టిడిపి హయాంలోనే.
### ఎన్డీఏ ప్రభుత్వం పనితీరును ప్రజల్లోకి తీసుకువెళ్ళే బాధ్యతను బిసి వర్గాలు తీసుకోవాలి.
### రానున్న కాలంలో ఎన్డీఏ ప్రభుత్వం బిసిలకు పెద్దపీట వెయ్యబోతుంది : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు

**పెనుగొండ చిప్ బ్యూరో జనవరి 31 పల్లె వెలుగు** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం పెనుగొండ మండలం పెనుగొండ శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణం కార్యక్రమం పాల్గొని అనంతరం తిరిగి వెళ్లుతూ స్థానిక వ్యవసాయ మార్కెటు యార్డు ఆవరణలో ఏర్పాటు చేసిన బిసివర్గాలు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ తెలుగుదేశం అంటేనే బిసిలు, బిసిలు అంటే తెలుగుదేశం పార్టీ అని, బిసి అన్ని కులాల వారికి రాజకీయాలు నేర్పించి, చట్టసభలో పదవులు ఇచ్చిన ఘనత నందమూరి తారక రామారావుకే దక్కుతుందని అన్నారు. బిసిలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన టిడిపి ప్రభుత్వం హయాంలోనే జరిగాయని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం ఘనతను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను బిసి వర్గాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కోరారు. రానున్న కాలంలో ఎన్డీఏ ప్రభుత్వం బిసిలకు పెద్దపీట వెయ్యబోతుందని, ఎన్డీయే కూటమికి అండగా నిలబడినందుకు శక్తి మేరకు న్యాయం చేస్తామని తెలిపారు. ప్రస్తుత చట్టసభలలో బిసిలకు తగినన్ని పదవులను ఇచ్చామని, భవిష్యత్తులో మరిన్ని పదవులు ఇచ్చుటకు చర్యలు తీసుకుంటామన్నారు. గీత కులాల వారికి మద్యం షాపుల్లో 10 శాతం కేటాయించామని, రిజిస్ట్రేషన్ ఫీజులో 50 శాతం సబ్సిడీ అందించమన్నారు. బిసిలు పది రూపాయలు పెట్టుబడి పెడితే, 20 రూపాయలు ఆదాయం రావాలని అనుకునే వ్యక్తిని నేను అన్నారు. దేవాలయాలలో నాయీ బ్రాహ్మణులకు నెల జీతం 10 వేలు రూపాయలు ఉండేదని, మా హాయాంలో 25 వేల రూపాయలకు పెంచామన్నారు. 2047 విజన్ తో ముందుకు వెళ్తున్నామని, రానున్న కాలంలో గీతకులాలను స్వర? భవిష్యత్తు అందిస్తామన్నారు. ప్రభుత్వం బలంగా ఉంటే అభివ ృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలు ఆశించిన స్థాయిలో చేయగలమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు, శాసన సభ్యులు పితాని సత్యనారాయణ, ఆరిమిల్లి రాధాక ృష?, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, మాజీ శాసనసభ్యులు బండారు మాధవ నాయుడు, బిసికులాలు నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





## హరీశ్ రావును పక్కన కూర్చోబెట్టుకొని బెంజ్ కారు నడిపిన కేసీఆర్...

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన మేనల్లుడు, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావును మెర్సిడెస్ బెంజ్ కారులో వెంటబెట్టుకొని వచ్చారు. హరీశ్ రావును తన పక్కనే ముందు సీట్లో కూర్చోబెట్టుకుని కేసీఆర్ స్వయంగా కారు నడుపుకుంటూ ఫాంహౌస్‌కు చేరుకున్నారు.




ఈరోజు ఆయన జహీరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో తన ఫాంహౌస్‌లో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి హరీశ్ రావు, సునీతా లక్ష్మారెడ్డి సహా పలువురు ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశానికి కేసీఆర్ స్వయంగా కారు నడుపుకుంటూ రాగా, డ్రైవింగ్ సీటు పక్కన హరీశ్ రావు కూర్చోవడం విశేషం.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నోడల్ అధికారుల నియామకం.. జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి





**ఏలూరు చీఫ్ బ్యూరో,జనవరి,31: పల్లె వెలుగు** ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో భాగంగా ఏలూరు జిల్లాలో ఎన్నికల కోడ్ ప్రారంభమైన నేపధ్యంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు నోడల్ అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు లా అండ్ ఆర్డర్, జిల్లా భద్రతా ప్రణాళిక(జిల్లా ఎస్పీ), మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలు, బ్యాలెట్ బాక్సులు(జెడ్పి సిఇఓ), ఫస్టు ఎయిడ్ సెంటర్స్, కోవిడ్ నిబంధనల అమలు(డిఎంహెచ్ఓ), ఎన్నికల సిబ్బంది నియామకానికి వివరాలు(డిఇఓ), ఎన్నికల శిక్షణా కార్యక్రమాలు నిర్వహిణ(జెడ్పి డిప్యూటీ సిఇఓ, డ్వామా పిడి), రవాణా నిర్వహణ(డిటిసి), ర్యాండమైజేషన్ వెబ్ కాస్టింగ్, సైబర్ సెక్యూరిటీ, ఐటి సంబంధ అంశాలు (డిస్టిక్ ఇనార్మేటిక్ ఆఫీసరు (ఎన్ఐసి),ఎడిఐవో,ఇడిఎం), రిపోర్టులు( స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, సివిల్ సప్లైయిస్), పోస్టల్ బ్యాలెట్ పేపర్(ఎస్సీ కార్పోరేషన్ ఇడి), బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్ (ట్రైబుల్ వెలారే ఎస్ డిసి), మీడియా(డిఐపిఆర్ఓ), ఓటర్ల జాబితా(డిఆర్ఓ), ఎన్నికల పరిశీలకలకు ఏర్పాట్లు(జిల్లా ఎక్సైజ్ అధికారి, ఏలూరు ఆర్డిఓ), పోలింగ్ సిబ్బంది వెలారే మేనేజ్ మెంట్(జిల్లా సివిల్ సప్లైయిస్ మేనేజరు), వసతుల కల్పన(ఎస్ఇ పంచాయితీరాజ్) కాల్ సెంటర్, ఫిర్యాదుల పరిష్కారం(జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి), హెల్ప్ డెస్క్(వయోజన విద్యా డిప్యూటీ డైరెక్టర్) లకు బాధ్యతలను అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఫిబ్రవరి 3వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదల, నామినేషన్ల స్వీకరణకు ఫిబ్రవరి 10వ తేదీ తుది గడువుకాగా, ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 13వ తేదీ నామినేషన్ల ఉపసంహారణకు గడువు, ఫిబ్రవరి 27న పోలింగ్ తేది, మార్చి 3వ తేదీన ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు

## విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

### నగరపాలక కమిషనర్, నియోజకవర్గ నోడల్ అధికారి ఎస్.రవీంద్ర బాబు



**కర్నూలు పల్లె వెలుగు ...** రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక ద ృష్టి సారించిందని నగరపాలక కమిషనర్, నోడల్ అధికారి ఎస్.రవీంద్ర బాబు అన్నారు. శుక్రవారం దామోదరం సంజీవయ్య స్మారక మున్సిపల్ హైస్కూల్, మామిదాలపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను కమిషనర్ పరిశీలించి, నమోదు ప్రక్రియను ఆరా తీశారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 117 ఉపసంహారణలో భాగంగా, విద్యార్థుల సంఖ్య బట్టి పాఠశాలల క్లస్టర్లుగా వర్గీకరణ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కర్నూలు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను 10 క్లస్టర్లుగా విభజించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ప్రతి క్లస్టర్‌కి ఒక ప్రధానోపాధ్యాయులు ఉంటారని, వారిపై ఎంఈఓలు ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ ఎంఈఓ-2 విజయకుమారి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్



**నంద్యాల ప్రతినిధి. జనవరి 31 . పల్లె వెలుగు :**నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలోని ఇంటిలో గ్యాస్ సిలిండర్ పేలిన ఘటన స్థలాన్ని పరిశీలించి అనంతరం ప్రమాదంలో గాయపడి నంద్యాల జిల్లా ప్రభుత్వ సర్వజన హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న భాదితులను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ పరామర్శించి, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురుషోత్తం రెడ్డి, గోవిందరెడ్డి, శివారెడ్డి, పిపి మధుసూదన్ రెడ్డి, నంద్యాల జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ శివనాగిరెడ్డి, సుబ్బన్న, మల్లేశ్వర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు..



## మద్యం బాటిళ్లు తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**కొత్తపల్లి : జనవరి 31 పల్లె వెలుగు** మద్యం బాటిలను తరలిస్తున్న వ్యక్తిని శుక్రవారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై ఎం కేశవ అన్నారు వివరాల్లోకెళ్తే కొత్తపల్లి మండలంలోని కొక్కేరంచ గ్రామానికి చెందిన ఈడిగ చంద్ర గౌడ్ తండ్రి తిప్పయ్య (44) అతను ఆత్మకూర్ టౌన్ లో 8 మద్యం బాటిల్లను కొనుగోలు చేసి కొత్తపల్లి మీదుగా కొక్కేరంచకు వెళ్ళుటకు కొత్తపల్లి గ్రామంలోని లింగపురం ఆటో స్టాండ్ దగ్గర నిలబడి ఉండగా ముద్దాయిని ఎస్సై కేశవ పట్టు కోవడం జరిగింది అతని దగ్గర నుండి మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకుని ,అరెస్ట్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది

## అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని విజయవంతం చేయండి

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల ప్రతినిధి. జనవరి 31 . పల్లె వెలుగు** :స్థిరమైన అభివ ృద్ధిని పెంపొందించడంలో సహకార సంఘాలు కీలకపాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కానారేన్స్ హాల్లో అంతర్జాతీయ సహకార సంవత్సరంలో చేపట్టాల్సిన అంశాలపై సంబంధిత అధికారులు, కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు, జాయింట్ కలెక్టర్ సి. విష?చరణ్, జిల్లా సహకార అధికారి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక, పర్యావరణ అభివ ృద్ధిని పెంపొందించడంలో సహకార సంఘాలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. ఐక్యరాజ్యసమితి అధికారికంగా 2025 వ సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరం గా (ఐవైసి) సహకార సంస్థ బిల్డ్ ఏ బెటర్ వరల్డ్ అనే నినాదంతో నెలవారి లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. ఈ మేరకు జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ఐవైసీ స్టేట్ అపెక్స్ కమిటీ ఏర్పాటు చేశారన్నారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం స్థిరమైన అభివ ృద్ధిని నడిపించడంలో, గ్లోబల్ సవాళ్ళను పరిష్కరించడంలో సహకార సంఘాలు కీలకమైన పాత్రను పోషిస్తాయన్నారు. జనవరి మాసంలో సహకార విలువలను స్వీకరించే సంవత్సరంగా ప్రారంభిస్తూ అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. సహకార క్యాలెండర్ ప్రకారం నెలకు ఒక నినాదంతో అంతర్జాతీయ సహకార ముఖ్య అంశాలు, లక్ష్యాలను ప్రజల్లోకి విస్త ృతంగా తీసుకెళ్లి అవగాహన కల్పించాలన్నారు. పేదరిక నిర్మూలన, నాణ్యమైన విద్య, లింగ సమానత్వం, వాతావరణ చర్యలు, తదితర ఏడు సిద్ధాంతాలతో సత్వరమైన, సమ్మిళిత అభివ ృద్ధి, ఉత్పత్తులు, సేవల సమ ృద్ధిని సాధించడమే సహకార సంఘాల లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. ఇందుకు పశుసంవర్ధకం, వ్యవసాయం, పంచాయతీరాజ్, మత్స్యశాఖ, గ్రామీణ అభివ ృద్ధి, సహకార బ్యాంకులు, జిల్లా పరిషత్, సివిల్ సప్లైస్ తదితర శాఖలు సహకర సంఘాల అభివ ృద్ధికి దోహదపడేలా క ృషి చేయాలని సూచించారు. అనంతరం కోపరేటివ్ సొసైటీ బ్యాంకు ద్వారా ఐదు మంది రైతులకు ఒక్కొక్కరికి 3 లక్షల రూపాయలు చొప్పున పంట రుణాలు చెక్కులను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అందజేశారు.




## వర్రా రవీంద్రా రెడ్డి కేసు హైదరాబాద్ నుంచి పులివెందులకు బదిలీ

### వైఎస్ సునీతపై అనుచిత పోస్టులు పెట్టిన రవీంద్రా రెడ్డి

### సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు సునీత ఫిర్యాదు

### కేసు నమోదు చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు




వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీంద్రా రెడ్డి కేసుల వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టిన కేసును సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు పులివెందులకు బదిలీ చేశారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి కుమార్తె సునీతను చంపుతామంటూ గత ఏడాది వర్రా రవీంద్రా రెడ్డి పోస్టులు పెట్టారు. అంతేకాదు ఆమెపై అసభ్యకరమైన పోస్టులు కూడా షేర్ చేశారు. ఈ నేపథ్యంలో సునీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైబరాబాద్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పుడు ఆ కేసు పులివెందులకు బదిలీ చేశారు. ఈ కేసును పరిశీలించిన పులివెందుల పోలీసులు ఆయనపై కొత్తగా మరో కేసు నమోదు చేశారు. రవీంద్రా రెడ్డి ప్రస్తుతం కడప సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

## నిరాహార దీక్షలును జయప్రదం చేయండి



**పాణ్యం. జనవరి 31 . పల్లె వెలుగు** పాణ్యం మండల పరిధిలోని ప్రజా, రైతు, విద్యార్థుల సమస్యల కొరకై ఫిబ్రవరి 10 ,11 వ తారీఖున రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని దీక్షలకు సంబంధించిన కరపత్రాలను స్థానిక గిరిజన బాలుర వసతి గ ృహం నందు విద్యార్థులతో కలిసి విడుదల చేయడం జరిగింది. ఈ సందరరేగా సిపిఐ( ఎంఎల్ )న్యూడెమోక్రసీ పార్టీ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి కె. అరుణ్ కుమార్, సమాజ్వాది పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు పి. శివ క ృష? యాదవ్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నంద్యాల జిల్లా అధ్యక్షులు వనం వెంకటాద్రి లు మాట్లాడుతూ పాణ్యం నియోజకవర్గానికి రాష్ట్రవ్యాప్తంగా మంచి పేరు ఉన్నది. అయితే ఇక్కడ అభివ ృద్ధి మాత్రం ఆమడ దూరంలో ఉన్నది. ఈ మండలంలో జాతీయ స్థాయికి ఎదిగిన క్రీడాకారులు ఉన్నారు. కానీ ఇక్కడ సరైన ప్రోత్సాహం లేదు. మరియు విద్యకు పెద్ద పీట వేయాల్సిన ప్రభుత్వాలు విద్యార్థుల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాయి. ఈ మండల పరిధిలో ఎన్నో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు, ప్రాథమిక పాఠశాలలకు ప్రహరి గోడలు లేవు. అలాగే రైతులకు ధాన్యం ఆరపోసుకోవటానికి మార్కెట్ యార్డ్ ను పునరుద్ధరించి అందుబాటులోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు మద్దయ్య, వాల్మీకి సంఘం నాయకుడు వెంకట్ నాయుడు,విద్యార్థులు రాజేష్ శివ నాయక్, రవి నాయక్, హేమంత్ నాయక్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు చేసుకోండి.

### ఎంపీడీవో డి.గోపికృష్ణ



**జూపాడుబంగ్లా జనవరి 31 పల్లె వెలుగు** మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీలలోని నిరుద్యోగ యువతీ సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో డి. గోపిక ృష? ఒక ప్రకటనలో తెలిపారు. కాపు, బలిజ, ఒంటరి, మరియు తెలుగు,కార్పొరేషన్లకు అప్లికేషన్లో ఆన్లైన్లో జనవరి 30 నుంచి ఫిబ్రవరి 7వ తేదీ వరకు నమోదు చేసుకోవాలని తెలిపారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు సబ్సిడీ రుణాలు మంజూరు చేయుచున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని నిరుద్యోగులు యువత సద్వినియోగం పరుచుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలు ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

## నంద్యాల పట్టణంలో జగన్ ఆర్థో హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నంద్యాల



### జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల ప్రతినిధి. జనవరి 31 . పల్లె వెలుగు**నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన జగన్ ఆర్థో ప్రైవేట్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో రాష్ట్ర మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి ,శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి , నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఆసుపత్రి యాజమాన్యం సమక్షంలో జ్యోతి ప్రజ్వలన చేసి హాస్పిటల్‌ను ప్రారంభించారు. ఈ సందరరేగా రాష్ట్ర మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి , శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ గతంలో కీలకమైన ఆర్థోపెడిక్ సర్జరీలకు మెరుగైన చికిత్స కోసం, సుదూర ప్రాంతాలైన హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వంటి ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు నంద్యాల జిల్లా కేంద్రంలో అత్యాధునిక సౌకర్యాలతో ఆర్థోపెడిక్ సేవలు ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. భవిష్యత్తులో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ఈ ఆసుపత్రి పనిచేయాలని ఆశాభావం వ్యక్తం చేసారు. అత్యంత ఖరీదైన ఆర్థోపెడిక్ వైద్య సేవలను తక్కువ ధరలో నంద్యాల ప్రజలకు అందిస్తున్న యువ డాక్టర్లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మరియు ఆసుపత్రి యాజమాన్యం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నూతన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ ఆహ్వానం.





**ఇచ్ఛాపురం. పల్లె వెలుగు** శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గం ఈదుపురం మండలం లోని ఈదుపురం రోడ్డు నూతన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ ఆహ్వానం తేదీ 2.2.2025 ఆదివారం నాడు ప్రారంభోత్సవ భాగంలో బంపర్ ఆఫర్ ఐదు లీటర్ల కొనుగోలుపై ఒక లక్కీ కూపన్ అందజేయడం జరుగుతుందని అది కూడా లక్కీ డ్రా భాగంగా సోమవారం సాయంత్రం అనగా 3.2.2025. ఐదు గంటలకు డ్రా తీయబడును అని ప్రొడక్షన్ ఉప్పాడ సోమేశ్వరరావు తెలిపారు. ఐదు లీటర్ల కొనుగోలుపై ఒక లక్కీ కూపన్ ఇవ్వబడునని అందులో గెలుపొందిన వారికి సోమవారం నాడు మొదటి బహుమతి పదివేల రూపాయలు నగదు, రెండవ బహుమతి 5000 రూపాయలు నగదు, మూడవ బహుమతి 3000 రూపాయలు నగదు ఇవ్వబడునని ఉప్పాడ సోమేశ్వరరావు మీడియా సమావేశంలో తెలిపారు. కావున యావన్మంది ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించవలసిందిగా కోరుచున్నామని ఈ ఆఫర్ కేవలం 2.2.2025 ఒక్కరోజు మాత్రమే ఉంటుందని ఆయన తెలిపారు. ఈ నూతన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవానికి ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బందెల అశోక్ వస్తున్నట్లు తెలిపారు

# ఘనంగా వాసవి ఆత్మార్పణ దినోత్సవం వేడుకలు



## అమ్మవారి పల్లకి గ్రామోత్సవం నిర్వహించిన ఆర్యవైశ్యులు

రుద్రవరం ప్రతినిధి జనవరి 31పల్లె వెలుగు ఆర్యవైశ్యుల ఇలవేల్పైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు రుద్రవరం శ్రీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి వేద పండితులు రామడుగు కౌసి విశ్వనాథ శర్మ, జగన్ శర్మ ల ఆద్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. మొదట అమ్మవారికి పంచామ ృతాభి షేకం నిర్వహించారు. అంత రం అమ్మవారిని అలంక రించి దూప దీప నైవేద్యా లతో అర్చన మరియు మంగళ హారతి నిర్వహించారు. పూజ అంతరం గణపతి హెూమం, నవగ్రహ హెూమం మరియు పూరా?హుతి కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయత్రం అమ్మవారి పల్లకి గ్రామోత్సవం నిర్వహించి తదుపరి కుంకుమార్చన మహా మంగళ హారతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చొలవేటి సూర్య నారాయణ, కోశాధికారి పెరుమాళ్ళ నర సింహయ్య, సంఘం పెద్దలు లింగం వెంకట రంగనా యకులు, కమిటీ సభ్యులు సత్యనారాయణ, మురళీక ృష?, గోవింద రాజులు, వెంకటేశ్వర్లు, నాగే శ్వరరావు, సుబ్రహ్మణ్యం, సురేష్, శ్రీనివాసులు, రమ ణ, మోహన్ క ృష?, క ృష?మూర్తి, రాజేష్ కుమార్, లక్ష్మీనరసయ్య, యువజన సంఘం నుండి భరత్, వెంకీ, మహేష్, సురేంద్ర, రంజిత్, పవన్, శ్రీనివాసులు, గురు, యశ్వంత్ క ృష?, సురేంద్ర బాబు, నవీన్, మణికంఠ, ప్రహ్లద, శివ మరియు ఆర్యవైశ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# క్రీడాకారులకు అండగా..... ఉన్నతస్థాయికి ఎదగాలి....





## ఎమ్మెల్యే బుడ్డా, కెవికె స్టేడియం ను సందర్శించిన ఎమ్మెల్యే బుడ్డా, షాప్ చైర్మన్ రవి నాయుడు, శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే,

ఆత్మకూరు జనవరి 31పల్లె వెలుగు క్రీడలకు పుట్టినిల్లు ఆత్మకూరు అని ఈ ప్రాంతం నుంచి ఎంతోమంది క్రీడాకారులు ఉన్నంతగా ఎదిగేందుకు తన వంతు ప్రో స్థాన్ని అందించానని క్రీడాకారులు ఉన్నంతగా ఎదగాలని తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు, శుక్రవారం పట్టణంలోని శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఆలయంలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఎమ్మెల్యే బుడ్డ అమ్మవారికి వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో కెవికె స్టేడియంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవి నాయుడు తో కలిసి సందర్శించారు, ఎమ్మెల్యేకు కెవికె స్టేడియం తరఫున పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు, ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాకారులకు పుట్టినిల్లు అయిన ఆత్మకూరు నుంచి ఎంతోమంది క్రీడాకారులు ఉన్నత స్థాయికి చేరుకున్నారని వారికి తన వంతు ప్రోత్సాహాన్ని అందించానని అన్నారు, యువత విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తును సొంత చేసుకోవచ్చన్నారు, ఉన్నత చదువులు చదివి ఇలాంటి ఉపాధి లేక చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్న యువత క్రీడల వైపు ద ృష్టి మళ్లించి ప్రతిభ కనపరిస్తే తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవచ్చాన్నారు, క్రీడాకారులకు తాను ఎప్పుడు అండగా ఉంటానని వారి అభివ ృద్ధికి శక్తి వంచన లేకుండా క ృషి చేస్తానని అన్నారు, ఇదివరకే క్రీడాకారులను ప్రోత్సహిం చేందుకు శిక్షణతో పాటు టోర్నమెంట్లు నిర్వహించడం జరిగిందని వాటిని క్రీడాకారులు సద్వినియోగం చేసుకున్నారని అన్నారు, కెవికె స్టేడియం అందించే క్రీడా శిక్షణ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని మండల జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో కే సిక్కినాన్ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు, యుగంధర్ రెడ్డి,టిడిపి నాయకులు వంగాల శివరాం రెడ్డి, కేజీ గోవిందరెడ్డి, పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, మండల అధ్యక్షుడు శివప్రసాద్ రెడ్డి,, కరిముల్లా, అబ్దుల్లాపురం భాష, షాబుద్దీన్, మల్లికార్జున్ రెడ్డి, రామ్మూర్తి, ఈరగ దిండ్ల మురళి, సుబ్బరాజు, టిడిపి నాయకులు మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పిల్లలు విద్యావంతులైతేనే దేశం ప్రగతివైపు పని చేస్తుంది.





## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

తణుకు: చీఫ్ బ్యూరో జనవరి 31,పల్లె వెలుగు ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాల్లో చదువుకునేలా పాఠశాలల పునర్వ్యవస్థీకరణ చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి డిఇఓ, తాడేపల్లిగూడెం నియోజకవర్గం మండల విద్యాశాఖ అధికారులతో సమావేశమై తణుకు, తాడేపల్లి గూడెం, పెంటపాడు, అత్తిలి, ఇరగవరం మండలాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల పునర్వ్యవస్థీకరణపై పిపిటి ద్వారా సమీక్షించారు. ఈ సందరమేుగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పిల్లలు బడి బయట కాకుండా బడిలో ఉండి చదువుకునేందుకు అవకాశాలను మెరుగుపరిచేలా పాఠశాలల పునర్వ్యవస్థీకరణ చేపట్టడం జరిగిందన్నారు. పిల్లలు విద్యావంతలైతేనే దేశం ప్రగతివైపు పయనిస్తుందన్నారు. ప్రతి ఉపాధ్యాయులు మరింత బాధ్యతగా విద్యార్థులను చక్కటి విద్యతో తీర్చిదిద్దాలన్నారు. ఒక గురువుగా మీరు నేర్పే విద్య పిల్లల భవిష్యత్తుకు పునాదిగా ఉంటుందన్నారు. అర కొరకు విద్యార్థులతో నడిచే పాఠశాలను పునర్వ్యవస్థీకరణ ద్వారా పటిష్ట పరిచేందుకు క ృషి చేస్తున్నామన్నారు. 60 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలను మోడల్ స్కూల్ గా పరిగణిస్తూ ప్రతి తరగతికి ఒక క్లాస్ టీచర్ ను నియమించడం జరుగు తుందన్నారు. దీని ద్వారా విద్యా బోధనలో నాణ్యత పెరిగి విద్యార్థులు చక్కని విద్యను అభ్యసించే అవకాశం మెండుగా ఉంటుందన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య దినదినాభివ ృద్ధి చెందేలా విద్య బోధన ఆకట్టుకోవాలన్నారు. ఈ అంశాన్ని అధికారులు పరిగణనలోకి తీసుకుని ఉపాధ్యాయులను చైతన్య పరచాలన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన అందించే దిశగా ఉపాధ్యాయులు క ృషి చేయాలన్నారు. బోధనపై ఉపాధ్యాయులు ప్రత్యేక ద ృష్టి సారించాలన్నారు. మెరుగైన సమాజ నిర్మాణానికి మంచి పౌరులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా అధికారులు క ృషి చేయాలన్నారు. విద్యార్థులలో డ్రాప్ అవుట్స్ పూర్తిగా అరికట్టడానికి ఈ నూతన విధానం ఎంతో ఉపయుక్తమన్నారు. పదో తరగతి పూర్తయిన విద్యార్థుల డ్రాప్ అవుట్స్ ని గుర్తించి, కళాశాలల్లో చేర్పించేలా తల్లిదండ్రులను చైతన్య పరచాలన్నారు. పాఠశాలల పునర్వ్యవస్థీకరణ చేసేటప్పుడు విద్యార్థుల ఇబ్బందులను ద ృష్టిలో ఉంచుకోవాలని, వారు వెళ్ళే మార్గంలో జాతీయ రహదారి దాటడం, రైల్వే ట్రాక్ దాటడం, తదితర ప్రమాదకర ఇబ్బందులను ఖచ్చితంగా సమీక్షించుకోవాలన్నారు. పాఠశాలల మిళితంపై ఇప్పటికే తయారుచేసిన నివేదికను పున పరిశీలనచేసి తుది నివేదికను సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఇ.నారాయణ, తణుకు, తాడేపల్లిగూడెం, పెంటపాడు, అత్తిలి, ఇరగవరం ఎంఈఓలు డి.ఎం.సత్యనారాయణ, వి.హైమావతి, వి.హనుమ, పిఎంకె జ్యోతి, ఎం.శ్రీనివాస్, టీవీ రామక ృష?, ఎన్.రమేష్, ఎం వి ఎల్ కె ప్రసాద్, ఎస్ శ్రీనివాస్ రావు, జిబివి ప్రసాద్ రావు, ఆయా మండలాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## గోషామహల్‌లో ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం... రేవంత్ రెడ్డికి రాజాసింగ్ విజ్ఞప్తి

గోషామహల్ నియోజకవర్గంలో ఉస్మానియా ఆసుపత్రిని నిర్మిస్తే ఇబ్బందులు కలుగుతాయని నియోజకవర్గ ప్రజలు మొదటి నుంచి ఆందోళన వ్యక్తం చేస్తున్నారని గోషామహల్ శాసనసభ్యుడు, బీజేపీ నేత రాజాసింగ్ అన్నారు. గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆసుపత్రి భవనానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు శంకుస్థాపన చేశారు. ఇక్కడ ఆసుపత్రి నిర్మాణం చేపట్టడాన్ని స్థానికులు మొదటి నుంచి వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాజాసింగ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కరోనా వంటి వ్యాధులకు చికిత్స అందిస్తారని, ఈ క్రమంలో స్థానికులు వైరస్ వంటి వ్యాధుల పట్ల భయాందోళన చెందుతున్నారని ఆయన అన్నారు. గోషామహల్ మైదానంలో నూతన ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించాలని ప్రభుత్వం తీసుకున్న నిర?యంపై శాసనసభలో తాను మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. పాత ఆసుపత్రి వద్దే నూతన నిర్మాణానికి తగిన స్థలం ఉందని ఆయన తెలిపారు.. నూతన భవన నిర్మాణాన్ని మైదానం చుట్టూ ఉన్న ప్రజలు వ్యతిరేకిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వారి ఆవేదనను ముఖ్యమంత్రి ఆలకించాలని విజ్ఞప్తి చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో ఉన్నందున ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయానని తెలిపారు. ముఖ్యమంత్రి ఒకసారి స్థానికులతో మాట్లాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




మంత్రాలయం జనవరి31పల్లె వెలుగు (ప్రతినిధి) శుక్రవారం హెచ్.హెచ్. వెచ్చని రిసెప్షన్ తరువాత, హెచ్.హెచ్. శ్రీ స్వామిజీకి లార్డ్ శ్రీక ృష?, శ్రీ ముఖ్యప్రణదేవరు, శ్రీ ఆచార్య మధురు దైవదర్శనం ఉంది. తరువాత, శ్రీ క ృష? మాథాలో హెచ్.హెచ్. శ్రీ స్వామిజీని పరియ పీఠాధిపతిగలూ సత్కరించింది.



## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది ఎం ఇ ఓ -బ్రహ్మం నాయక్



వెలుగోడు జనవరి 31పల్లె వెలుగు : ఉపాధ్యాయు వ ృత్తి ఎంతో పవిత్రమైనది అని,విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు అని మండల విద్యాశాఖ అధికారి బ్రహ్మం నాయక్, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ హెగ్డే అన్నారు.శుక్రవారం వెలుగోడు పట్టణంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఇంగ్లీష్ పాఠశాల సహాయకురాలు లాల్ బేగం పదవీ విరమణ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ..... విద్యా బోధన చేస్తు విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులు అని వారు అన్నారు.పాఠశాల అభివ ృదికి, విద్యార్థుల అభివ ృద్ధికి లాల్ బేగం సేవలు అభినందనీయ మన్నారు.ఉన్నత విద్యా సేవ అంటే చిట్ట చివరి క్షణం వరకు తరగతి గదిలో బోధన చేయడమే ఆ విషయంలో 100 శాతం విజయం సాధించారని తెలిపారు.గురుబ్రహ్మ గురువిషు? గురుదేవో మహేశ్వర..అంటే గురువు స్థానం త్రిమూర్తులతో సమానం. ఏ రంగంలో రాణించిన వారైనా ఒక గురువు వద్ద పాఠాలు నేర్చుకున్న వారే. గురువు అందించిన విజ్ఞానంతో, ప్రోత్సాహంతో, సూర్తితో, ఉన్నత స్థానాలకు అధిరోహించినవారే నన్నారు. అలాగే విద్యార్థులను గొప్పగా, సంస్కారవంతులుగా, జ్ఞానులుగా, బాధ్యతగల భావి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత గురువులదే. మెరుగైన సమాజాన్ని స ృష్టించడంలో కీలక పాత్ర పోషించేది గురువే. ఒక గొప్ప తరం తయారు కావాలంటే అది కేవలం గొప్ప గురువుల వల్లే సాధ్యం అని అన్నారు.అనంతరం లాల్ బేగం దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



పాములపాడు జనవరి 31పల్లె వెలుగు :-పాములపాడు మండలంలోని, ఇస్కాల గ్రామ నాయకులు వెంకటరెడ్డి సోదరుని కుమార్తె వివాహ కార్యక్రమంలో నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, టిడిపి నాయకులు మాండ్ర.సురేంద్రనాథ్ రెడ్డి లు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎర్రగూడూరు హరినాథ రెడ్డి, ఇస్కాల నాగలక్ష్మి రెడ్డి, కొత్తపల్లి మండల కన్వీనర్ నారపరెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## బీసీల అభివృద్ధికి 896 కోట్ల నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పాల అభిషేకం చేసిన నాయి బ్రాహ్మణ స్టేట్ డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్




కర్నూలు పల్లె వెలుగు.... బీసీ వెలారే్ ఆఫీస్ నందు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్ర బాబు నాయుడు చిత్ర పటానికి పాల అభిషేకం చేసిన ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ వెలారే్ అండ్ డెవలప్మెంట్ కార్పొరే షన్ స్టేట్ డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్ , ఈ సందరరేగా డైరెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బీసీల కోసం వివిధ పథకాలకు 896 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయడం చాలా సంతోషదాయకం. తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని రుజువైనది బీసీల అండ తెలుగుదేశం జెండా అని అన్నారు.గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వం బీసీలకు మొండి చేయి చూపించింది. బీసీ సంక్షేమాన్ని గాలికి వదిలేసి బీసీ కార్పొరేషన్ నిధులు నిర్వీర్యం చేసింది అని అన్నారు. కూటమి ప్రభుత్వంలో బీసీలు ఎదు రుచూస్తున్న ఆర్థిక అభివ ృద్ధి, సంక్షేమం, జరుగుతుందని ప్రస్తుత చేతి వ ృత్తులు చేసేవారు పోటీ ప్రపంచంలో ఈ నిధులు బీసీల భవిష్యత్తుకు బంగారు బాట వేసు కుంటారని మన స్పూర్తిగా ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరఫున అభినందనలు తెలుపుతున్నాం.ఆంధ్రప్రదేశ్ లో ఉన్న బడుగు బలహీన వర్గాల ప్రజల అందరి హ ృదయల్లో చంద్రబాబు గారు ఎప్పటికి నిలిచి పోతారు.బిసిల మీద చంద్రబాబు కి ఉన్న ప్రేమని మరొక్కసారి నిరుపించుకున్నారు, అవకాశాన్ని ప్రతిబిసి సోదరులు మరియు నాయి బ్రాహ్మణ సోదరులు సద్వినియోగం చూసుకోవలసినదిగా కోరడమైనది.ఈ కార్యక్రమంలో కురువ సంక్షేమ సంఘం రాష్ట్ర డైరెక్టర్ రామక ృష? కురువ సంక్షేమ సంఘం రాష్ట్ర డైరెక్టర్ వెంకట్రాముడు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వేం పెంట రాంబాబు, తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ గారు తెలుగుదేశం పార్టీ పార్లమెంటు బి.సి సెల్ అధ్యక్షుడు సత్రం రామక ృష? తెలుగుదేశం పార్టీ నాయకులు క ృషా?జి రావు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా సెక్రెటరీ బెస్త వెంకటేష్ , బీసీ నాయకులు రమణ , శాలివాహన సంఘం శ్రీనివాసులు , తిరుపతయ్య ,మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళ నాయకురాలు రాయలసీమ శకుంతల ,మహిళా నాయకులు, కుల నాయకులు, హాజరైనారు.

# ఆళ్లగడ్డ అభివృద్ధికి మాస్టారు ప్లాన్ రెడీ చేయాలి

## అభివృద్ధికి అన్నివిదాలా కృషి ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 31, పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణ అభివృద్ధికి మురికి కాలువలు, రోడ్లు, మౌలిక వసతులు అన్నిటికి మాస్టర్ ప్లాన్ రెడీ చేయాలనీ, ఆళ్లగడ్డ అభివృద్ధికి అన్నివిదాలా కృషి చేస్తానని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ సమావేశ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశనికి మున్సిపల్ ఛైర్మెన్ డా. కె రామలింగారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ హాజరై మాట్లాడుతూ మున్సిపల్ సమావేశం అంటే ఆళ్లగడ్డ అభివృద్ధికి ప్రణాళిక రూపకల్పన అన్నారు. ఈ సమావేశం ప్రజలందరికీ ఉపయోగపడుతుంది కనుక ప్రతి ఒక కౌన్సిలర్ సమావేశానికి హాజరు కావాలని అన్నారు. వైసిపి కౌన్సిలర్లు ఎందుకు కౌన్సిల్ సమావేశనికి హాజరు కావడం లేదో అర్థం కావడం లేదన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకోవాలంటే సమావేశానికి హాజరు కావాలని తెలిపారు. ఈ సమావేశం ద్వారా ప్రజా సమస్యలను కౌన్సిలర్లు నా దృష్టికి తీసుకొని వచ్చే అవకాశం ఉంటుందన్నారు. నా దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను సంబంధిత మంత్రులతో మాట్లాడి ప్రజలెవరు ఇబ్బంది పడకుండా చూసుకుంటానని ఆమె హామీ ఇచ్చారు. అనంతరం అధికారులను టిట్కో గృహాలు, రోడ్డు వెడల్పు, మురికి కాలువలు, కొత్త రోడ్స్ తదితర సమస్యలకు పరిస్కార మార్గాలు అడిగి తెలుసుకున్నారు. కుక్కల విషయం లో అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే బీసీ కార్పొరేషన్ లోన్స్ ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని, అర్హులైన ప్రతి ఒక్కరు లోన్ కి అప్లై చేసుకోవాల్సిందిగా తెలిపారు. అలాగే ఎన్నికలలో యిచ్చిన హామీ ప్రకారం మునిసిపల్ గెట్ ఫ్రీ విదానాన్ని మున్సిపల్ మంత్రితో చర్చించి రెండు నెలల లోపల పరిస్కరిస్తామని అన్నారు. ఆళ్లగడ్డ ప్రజలకు అందుబాటులో వుంటూ అన్ని సమస్యల పరిస్కారానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ కిషోర్, వైస్ ఛైర్మెన్ నాయబ్ రసూల్, అధికారులు కౌన్సిలర్ హుస్సేన్ భాష ఇతర, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ ఛాలెంజ్ కు సిద్ధం అంటూ కిషోర్ రెడ్డికి ఎమ్మెల్యే..భూమా అఖిల ప్రియ సవాల్..



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 31 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ కు చెందిన వైసీపీ నాయకుడు భూమా కిషోర్ రెడ్డికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఓపెన్ చాలెంజ్ కు తాను కూడా సిద్ధమేనంటూ సవాల్ విసిరారు. ఆళ్లగడ్డ లోని తమ స్వగృహంలో శుక్రవారం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఆళ్లగడ్డ లో ఏవో అవినీతి అక్రమాలు జరిగాయని వైసీపీ నాయ కులు నిన్న జరిగిన మీడియా సమావేశంలో ఆరోపించడం జరిగిందని దీనిని సాక్షాధారాలతో నిరూపించాలన్నారు .రేపు సాయంత్రం 4 గంటలకు ముహూర్తం ఫిక్స్ చేసినట్లు తెలిపారు. నేరుగా మీ ఇంటికి వస్తున్నామని ఈ డిబేట్ కు మీరు కూడా సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఛాలెంజ్ చేశారు. పోలీసులు కూడా ఎవరూ రారని కుర్చీలు మాత్రం సిద్ధం చేసుకోవాలని కోరారు. మీ దగ్గర ఏ ఆధారాలు ఉన్నాయో నిరూపించేందుకు మీరు కూడా సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సవాల్ విసిరారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు, జనసేన సమన్వయకర్త మైలేరి మల్లయ్య మున్సిపల్ వైస్ ఛైర్మన్ నాయుబ్ రసూల్ కౌన్సిలర్ హుస్సేన్ భాష తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు హామీమేరకే కర్నూలుకు హైకోర్టు బెంచ్ రాబోతుంది.





## అధ్యక్షులు కె.యి. జగదీష్కుమార్, మరియు లీగల్సెల్ నాయకులు.

**కర్నూలు పల్లె వెలుగు ...** తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గత 2024 సార్వ త్రిక ఎన్నికలకు ముందు తాను అధికారంలోకి రాగానే కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయిస్తానన్న హామీ ఇవ్వడం జరిగిందనీ, వారు ఇచ్చిన మేరకు కర్నూలుకు త్వరలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు కానున్నదని కర్నూలు పార్మలెంట్ తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు కె.యి. జషదీష్ వెల్లడించారు. ఈ రోజు వారు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ ప్రధానకార్యదర్శి అకెపోగు ప్రభాకర్, రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు దాపెట్టి శ్రీనివాసులు, శ్రీనివాసట్ మరియు న్యాయవాదులతో కలిసి ఏర్పాటు చేసిన పత్రికా మీడియా ప్రతినిధుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయి రాజధాని లేని సమయంలో 2014 ముఖ్యమంత్రిగా భార్యతలు చేపట్టిన నారా చంద్రబాబునాయుడు తాత్కాలిక భవనాలను నిర్మించి పాలనసాగించారనీ, తర్వాత 2024 ఎన్నికలకు ముందు రాష్ట్ర ముఖ్యమంంత్రి నారా చంద్రబాబునాయుడు రాయలసీమ వెనుకబాటుతనాన్ని దృష్టిలో ఉంచుకొని రాయలసీమ ముఖద్వారమైన కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసేందుకు ప్రజాగళం సభలో హామీ ఇచ్చారు. అలాగే యువనాయకులు నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందరరేగా ఎన్నికలకు ముందు టి.జి. భరత్ కర్నూలు ప్రజలకు హామీ ఇచ్చారు. వారు ఇచ్చిన హామీ మేరకు అడుగులు వేశారనీ, వారికి ఈ సందరరేగా రాయలసీమ న్యాయవాదుల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. నవంబర్ 20న రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేసి పంపారనీ, దీనిపై కమిటీని వేయడం జరిగిందనీ, నిన్నటి రోజూన హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కావలసిన సదుపాయాలు, బిల్డింగులు ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్ ని నివేధిక తయారు చేసి పంపవలసినదిగా ఆదేశాలు పంపడంతో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు అడుగులు మొదలయ్యాయి అనడానికి విదర్శనమని అన్నారు. గతంలో బాషా ప్రయుక్త రాష్ట్రాలుగా విడిపోయిన సందరరేలో శ్రీబాగ్ ఒడంబడికలో పొందుపర్చిన మేరకు కర్నూలుకు రాజధాని లేదా హైకోర్టు ఇవ్వాలన్న చారిత్రాత్మక అంశము మేరకు నేడు చంద్రబాబునాయుడు గారు ఈ నిర?యాన్ని తీసుకొని ముందుకు వెల్తున్నారని అన్నారు.

ఈ అంశమై జిల్లా అధికారులు నివేధకలు తయారు చేస్తున్నటువంటి కలెక్టర్, ఆర్ అండ్ బి యస్.ఇ. మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్, ఆర్.డి. ఒలకు కృతజ్ఞతలు తెలియజేశారు. నివేధికలలో కర్నూలుకు ఉన్న అన్ని అవకాశాలను హైకోర్టు బెంచు అవసరమైన వసతులు మెండుగా ఉన్నాయని, కనుక ఏలాంటి ఇబ్బందులు ఉండవనీ వారికి సూచించారు.కొంతమంది వై.సి.పి. వారు చేతగాని మాటలు మాట్లాడుతున్నారనీ, సాక్షి పేపర్ ఛానల్లో తప్పుడు వార్తలు కథనాలు ప్రచురిస్తున్నారని, అయితే వేరే రాష్ట్రానికి, ఆంధ్ర రాష్ట్రానికి ఉన్న అంశాలపై వారికి పరిజ్ఞానం లేక ఇలా మాట్లాడుతున్నారనీ, అందుకే వారిని ప్రజలు ప్రతిపక్షంలో కూడా కూర్చోకుండా ఇంటికి పంపారనీ తెలిపారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుతో ఉద్యోగ అవకాశాలు పెరుగుతానీ, సుదూర ప్రాంతమైన విజయవాడకు వెల్లే శ్రమ, ఖర్చు తగ్గుతుందనీ వారు వివరించారు. జగన్కు పాలాభిషేకాలు చేసిన న్యాయవాదులు ఇప్పుడేమంటారని ప్రశించారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కారకులైన నారా చంద్రబాబునాయుడు నారా లోకేష్, టి.జి. భరత్ కు వారు మరొక్కసారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీహరి, హరినాధ్ చౌదరి మద్దేష్,గణేష్ సింగ్, నాగమునీ, మరియు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

# వసంత పంచమికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకూడదు.









## -ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి

**కొత్తపల్లి : జనవరి 31 పల్లె వెలుగు .** ఫిబ్రవరి 2 వ తేదిన సరస్వతి అమ్మవారి పుట్టినరోజు సందరరేగా నిర్వహించే వసంత పంచమీ కి వచ్చె భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆత్మకూరు ఆర్టీఓ నాగజ్యోతి సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని కొలనుభారతి క్షేత్రంలో వసంత పంఛమి ఏర్పాట్లను తహసీల్దార్ ఉమారాణితో కలసి పరిశీలించారు. ముందుగా వాహనాలు నిలుపు స్థలం, క్యూలైన్ల ఏర్పాట్లు. ఛారుఘోషిని నది కొలను, త్రాగునీటి బ్యాంకులు, ఆలయ పరిసర ప్రాంతాలను, అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందరరేగా ఆర్టీఓ నాగజ్యోతి మాట్లాడుతూ వసంత పంచమికి అమ్మవారిని దర్శించుకొనేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. కేవలం రెండు రోజుల వ్యవధి మాత్రమే ఉందని ఏ శాఖకు చెందిన పనులు ఆశాఖ అధికారులు దగ్గరుండి ఏర్పాట్లు పూర్తిచేయించాలన్నారు. పనులపై ఎవ్వరు నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదన్నారు. తాగునీటి ఎద్దటి లేకుండా చూసుకోవాలన్నారు. మహిళలకు వ్యక్తిగత మరుగుదొడ్లు, దుస్తులు మార్చుకొనేందుకు గదులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆలయం నుంచి రహదారి గుండ వాహదారులకు ఇబ్బందులు లేకుండా గుంతలు, పిచ్చిమొక్కలు, ముళ్లకంపలను తొలగించాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్ర, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు అధికారులు పటిష్ట భద్రత చేపట్టాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి వసంత పంచమి వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు. ఆమె వెంట డీప్యూటీ తహసీల్దార్ పెద్దన్న, గ్రామ సర్పంచు చంద్రశేఖర్ యాదవ్, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ వెంకటనాయుడు. ఆర్డబ్ల్యూ ఎస్ ఏఈ మహమ్మద్ జుబేర్, ఆలయ సిబ్బంది. రామసుబ్బయ్య, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల ప్రతినిధి. జనవరి 31 .పల్లె వెలుగు** శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందరరేగా అమ్మవారి అనుగ్రహం అందరికీ కలగాలని నంద్యాల స్థానిక బంగారం అంగళ్ల వీధిలో ఉన్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం నందు అమ్మవారిని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందరరేగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ జగజ్జనని పరమేశ్వరి, దుష్ట శిక్షణకు మరియు శిష్ట రక్షణకు కన్యక రూపంలో అవతరించి, తన అవతార లక్ష్యాన్ని నెరవేర్చిన అనంతరం అగ్నిప్రవేశం చేశారన్నారు . యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు, ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని కూటమి ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో అధికారికంగా ఈరోజు నిర్వహించిందన్నారు . ఈ పవిత్రమైన సందరరేలో, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని మనసారా ఆకాంక్షిస్తున్నానని ఫిరోజ్ తెలిపారు . అనంతరం కమిటీ సభ్యులు ఫిరోజ్ ని ఘనంగా సన్మానించడం జరిగింది .ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కందే శ్యామ్ సుందర్ లాల్ , బింగుమల్లె శ్యాంసుందర్ గుప్తా , కామిని మల్లికార్జున , గోవింద నాయుడు , బుజ్జి , మోహన్ గుప్తా మరియు దేవస్థానం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడల అభివృద్ధికి నూతన స్పోర్ట్స్ పాలసీ తీసుకొని వస్తాం...

## శాప్ ఛైర్మన్ రవి నాయుడు



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 31 .పల్లె వెలుగు** రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి నూతన స్పోర్ట్స్ పాలసీని తీసుకొని వచ్చి మరింత కృషి చేస్తామని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు స్పష్టం చేశారు. తమ పర్యటనలో భాగంగా శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణానికి విచ్చేసి స్థానిక కేవీకే ఇండోర్ స్టేడియం, భూమా బాలి రెడ్డి ఇండోర్ స్టేడియంలను ఆయన పరిశీలించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ క్రీడాభివృద్ధి సంస్థ ద్వారా క్రీడల అభివృద్ధికి నిధులను కేటాయించి స్టేడియం లను అభివృద్ధి చేస్తామని క్రీడాకారులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులకు విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్ పెంపుకు కృషి చేస్తామని శాప్ ఛైర్మన్ రవి నాయుడు హామీ ఇచ్చారు. ఈ సందరరేగా ఆళ్లగడ్డ కెవికె స్టేడియం ఇన్చార్జి రమణ ఆధ్వర్యంలో క్రీడాకారులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, శాప్ ఛైర్మన్ రవి నాయుడు లకు ఘన స్వాగతం పలికి ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా డిఎస్. డి ఓ, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎక్కడ అవినీతి జరిగితే అక్కడే డిబేట్ భూమా కిషోర్ రెడ్డి



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 31 .పల్లె వెలుగు** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చేసిన సవాల్ కు తాము కూడా సిద్ధమేనని వైసీపీ నాయకుడు భూమా కిషోర్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం మీడియాతో మాట్లాడుతూ విజయ డైరీ కి, విద్యుత్ శాఖకు లక్షలాది రూపాయలు బకాయిలు ఉన్నట్టు తాము చెప్పడం జరిగిందని , కొత్తూరు టీడీపీ నాయకుల మట్టి తరలింపు వ్యవహారం నిరూపణపై తాము సవాల్ కు సిద్ధమన్నారు. నా ఇంటికి వచ్చి ఏం చేస్తారని భూమా ప్రశ్నించారు. టీడీపీ నాయకులకు డైవర్షన్ పాలిటిక్స్ చాలా అలవాటు అని కిషోర్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# పిల్లలు విద్యావంతులైతేనే దేశం ప్రగతివైపు పని చేస్తుంది.

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**తణుకు: చీఫ్ బ్యూరో జనవరి 31, పల్లె వెలుగు** ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాల్లో చదువుకునేలా పాఠశాలల పునర్వ్యవస్థీకరణ చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి డిఇఓ, తాడేపల్లిగూడెం నియోజకవర్గం మండల విద్యాశాఖ అధికారులతో సమావేశమై తణుకు, తాడేపల్లిగూడెం, పెంటపాడు, అత్తిలి, ఇరగవరం మండలాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల పునర్వ్యవస్థీకరణపై పిపిటి ద్వారా సమీక్షించారు. ఈ సందరమేుగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పిల్లలు బడి బయట కాకుండా బడిలో ఉండి చదువుకునేందుకు అవకాశాలను మెరుగుపరిచేలా పాఠశాలల పునర్వ్యవస్థీకరణ చేపట్టడం జరిగిందన్నారు. పిల్లలు విద్యావంతలైతేనే దేశం ప్రగతివైపు పయనిస్తుందన్నారు. ప్రతి ఉపాధ్యాయులు మరింత బాధ్యతగా విద్యార్థులను చక్కటి విద్యతో తీర్చిదిద్దాలన్నారు. ఒక గురువుగా మీరు నేర్పే విద్య పిల్లల భవిష్యత్తుకు పునాదిగా ఉంటుందన్నారు. అర కొరకు విద్యార్థులతో నడిచే పాఠశాలను పునర్వ్యవస్థీకరణ ద్వారా పటిష్ట పరిచేందుకు క ృషి చేస్తున్నామన్నారు. 60 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలను మోడల్ స్కూల్ గా పరిగణిస్తూ ప్రతి తరగతికి ఒక క్లాస్ టీచర్ ను నియమించడం జరుగుతుందన్నారు. దీని ద్వారా విద్యా బోధనలో నాణ్యత పెరిగి విద్యార్థులు చక్కని విద్యను అభ్యసించే అవకాశం మెండుగా ఉంటుందన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య దినదినాభివ ృద్ధి చెందేలా విద్య బోధన ఆకట్టుకోవాలన్నారు. ఈ అంశాన్ని అధికారులు పరిగణనలోకి తీసుకుని ఉపాధ్యాయులను చైతన్య పరచాలన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన అందించే దిశగా ఉపాధ్యాయులు క ృషి చేయాలన్నారు. బోధనపై ఉపాధ్యాయులు ప్రత్యేక ద ృష్టి సారించాలన్నారు. మెరుగైన సమాజ నిర్మాణానికి మంచి పౌరులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా అధికారులు క ృషి చేయాలన్నారు. విద్యార్థులలో డ్రాప్ అవుట్స్ పూర్తిగా అరికట్టడానికి ఈ నూతన విధానం ఎంతో ఉపయుక్తమన్నారు. పదో తరగతి పూర్తయిన విద్యార్థుల డ్రాప్ అవుట్స్ ని గుర్తించి, కళాశాలల్లో చేర్పించేలా తల్లిదండ్రులను చైతన్య పరచాలన్నారు. పాఠశాలల పునర్వ్యవస్థీకరణ చేసేటప్పుడు విద్యార్థుల ఇబ్బందులను ద ృష్టిలో ఉంచుకోవాలని, వారు వెళ్ళే మార్గంలో జాతీయ రహదారి దాటడం, రైల్వే ట్రాక్ దాటడం, తదితర ప్రమాదకర ఇబ్బందులను ఖచ్చితంగా సమీక్షించుకోవాలన్నారు. పాఠశాలల మిళితంపై ఇప్పటికే తయారుచేసిన నివేదికను పున పరిశీలనచేసి తుది నివేదికను సమర్పించాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఇ.నారాయణ, తణుకు, తాడేపల్లిగూడెం, పెంటపాడు, అత్తిలి, ఇరగవరం ఎంఈఓలు డి.ఎం.సత్యనారాయణ, వి.హైమావతి, వి.హనుమ, పిఎంకె జ్యోతి, ఎం.శ్రీనివాస్, టీవీ రామక ృష?, ఎన్.రమేష్, ఎం వి ఎల్ కె ప్రసాద్, ఎస్ శ్రీనివాస్ రావు, జిబివి ప్రసాద్ రావు, ఆయా మండలాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# వైకాపా ఎస్సీ సెల్ నియోజవం అధ్యక్షులుగా దాసరి పుల్లయ్య.



**నందికొట్కూరు జనవరి 31 పల్లె వెలుగు** నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గ వైకాపా ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నందికొట్కూరు పట్టణానికి చెందిన దాసరి పుల్లయ్య నియమితులయ్యారు. గతంలో వైకాపా పార్టీలో పార్టీ కార్యక్రమాలు చురుగ్గా పాల్గొంటూ వైసిపి పట్టణ ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు. 28వ తేదీ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నందికొట్కూరు అసెంబ్లీ నియోజవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు జాబితాలో వైకాపా రాష్ట్ర నాయకులు మాజీ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సహకారంతో నియోజవర్గ ఎస్ఎస్ఎల్ విభాగపు అధ్యక్షులుగా నియమితులు కావడం పట్ల దాసరి పుల్లయ్య సంతోషం వ్యక్తపరిచారు. మాజీ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఎస్సీ సెల్ నియోజవర్గం అధ్యక్షులుగా తనను ఎంపిక చేసినందుకు మరియు నియోజవర్గ సమన్వయకర్త డాక్టర్ సుధీర్ దార వారు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. ఈ సందరరేగా వైకాపా నియోజవర్గ ఎస్సీ సెల్ విభాగపు అధ్యక్షులు దాసరి పుల్లయ్య మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచిన బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆశీస్సులతో సూచనలతో పార్టీ అభివ ృద్ధి మరియు ప్రజల సంక్షేమ కోసం రెట్టింపు ఉత్సాహంతో క ృషి చేస్తానని ఆయన తెలిపారు.

# నంద్యాలలో ప్రతిభ గల క్రీడాకారులకు కొదవే లేదు





**-సరైన ప్రోత్సాహం అందితే జాతీయ అంతర్జాతీయ పథకాలు తెచ్చే సత్తా /నంద్యాల క్రీడాకారులకు ఉంది - ఫిరోజ్**

**నంద్యాల ప్రతినిధి. జనవరి 31 పల్లె వెలుగు** ):నంద్యాల నియోజకవర్గంలో క్రీడాకారుల కోసం క్రీడా సామాగ్రి, స్టేడియానికి మరమ్మత్తులు,మౌలిక సదుపాయాల కల్పన మరియు ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి ప్రత్యేక ట్రైనింగ్ కల్పించాలని తదితర అంశాలపై శాప్ చైర్మన్ రవి నాయుడుని కోరిన తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ .గత వైసీపీ పాలకులు క్రీడాకారంగాన్ని నిర్వీర్యం చేస్తూ మౌలిక వసతులు కల్పించకుండా సరైన శిక్షణ అందించకుండా క్రీడాకారులను ప్రోత్సహించకపోవడంతో క్రీడా పోటీల్లో పాల్గొనాలంటే క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. నంద్యాల జిల్లా పర్యటనలో భాగంగా నంద్యాల పట్టణానికి విచ్చేసిన శాప్ చైర్మన్ రవి నాయుడుని తెలుగుదేశం పార్టీ నంద్యాల కార్యాలయంలో ఘనంగా స్వాగతించి తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ సత్కరించారు.ఈ సందరరేగా ఫిరోజ్ శాప్ చైర్మన్ రవి నాయుడు తో కలిసి జిల్లా స్పోర్ట్స్ అకాడమీ -కార్యాలయాన్ని సందర్శించి జిల్లా క్రీడా అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో శాప్ చైర్మన్ రవి నాయుడు తో మాట్లాడుతూ నంద్యాలలో ప్రతిభ గల క్రీడాకారులకు కొదవే లేదు, సరైన ప్రోత్సాహం అందితే జాతీయ అంతర్జాతీయ పథకాలు తెచ్చే సత్తా నంద్యాల క్రీడాకారులకు ఉందన్నారు.నంద్యాల నియోజకవర్గంలో క్రీడాకారుల కోసం క్రీడా సామాగ్రి, స్టేడియానికి మరమ్మత్తులు,మౌలిక సదుపాయాల కల్పన మరియు ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి ప్రత్యేక ట్రైనింగ్ కల్పించాలని తదితర అంశాలపై చైర్మన్ కు తెలియజేసి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. అనంతరం చైర్మన్ మరియు జిల్లా క్రీడా అధికారులతో కలిసి ఇండోర్ స్టేడియం ప్రాంగణాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా క్రీడా అధికారులు సిబ్బంది, క్రీడాకారులు, కోచ్ లు, ట్రైనర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# జీవనజ్యోతి ఇంక్లూజివ్ స్కూల్ కు పుస్తకాల , పెన్నులు , పెన్సిల్లు , స్లేట్లు పంపిణీ

**-ఎన్ఎండి ఫిరోజ్**



**నంద్యాల ప్రతినిధి. జనవరి 31 పల్లె వెలుగు** నంద్యాల పోలూరు రోడ్డు లో వలి భాష నిర్వహిస్తున్న జీవనజ్యోతి ఇంక్లూజివ్ స్కూల్ లో ఉన్న 30 మంది అంద విద్యార్థులకు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పుస్తకాలు , పెన్నులు , పెన్సిల్లు , స్లేట్లు ఇవ్వడం జరిగింది .. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# బ్రాహ్మణకొట్కూరు పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సీఐ సుబ్రహ్మణ్యం.




**నందికొట్కూరు జనవరి 31 పల్లె వెలుగు** నందికొట్కూరు మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు పోలీస్ స్టేషన్ శుక్రవారం రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం ఆకస్మికంగా సందర్శించి తనిఖి చేశారు. ఈ సందరరేగా ఆయన పోలీస్ స్టేషన్లోని రికార్డులు పరిశీలించారు. పెండింగ్ కేసులను వాటి వివరాలను ఎస్సై తిరుపాల్ ను అడిగి తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు. అనంతరం అయన రికార్డుల నిర్వహణ పై సంత ృప్తి వ్యక్తం చేశారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ కొరకు ప్రత్యేక పర్యవేక్షణ చేస్తూ, అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా ఉంచి క్రమం తప్పకుండా రాత్రి వేళలో గస్తీ నిర్వహించాలని సిబ్బందికి ఆయన సూచించారు. నేరల అదుపునకు క ృషి చేయాలని సిఐ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశైలంలో సాంస్కృతిక కార్యక్రమాలు



**శ్రీశైలం. జనవరి 31 పల్లె వెలుగు** శ్రీశైలంలో సాంస్క ృతిక కార్యక్రమాలు దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాగసుధ డాన్సు అకాడమీ, హైదరాబాద్ వారిచే సంప్రదాయ న ృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద శుక్రవారం సాయంకాలం నుండి ఈ సంప్రదాయ న ృత్య కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ కార్యక్ర ´మములో వినాయక కౌత్వం, శివస్తుతి, నటేశకౌత్వం, శివ శివ శంకరా, నమ:శివాయతే తదితర గీతాలకు ప్రవళ్లిక, బిందు, అద్వైత, నవ్య, వరి?క, శరణ్య, లక్ష్య, శ్రీనిఖ, చైత్ర, లలిత తదితరులు న ృత్యప్రదర్శన చేయనున్నారు. శ్రీస్వామి అమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి.



# పసిడి అదరహో... బంగారానికి రికార్డు ధర

అంతర్జాతీయ పరిణామాలు, దేశీయంగా కొనుగోళ్లు పెరగడం వంటి కారణాలతో పసిడి ధర పరుగులు పెడుతోంది. తాజాగా బంగారం ధర జీవితకాల గరిషా'నికి చేరింది. 10 గ్రాముల స్వఛమైన బంగారం రూ.84,900 పలుకుతోంది. ఒక్కరోజులోనే బంగారం ధర రూ.1,100 పెరగడం దేశీయంగా నెలకొన్న డిమాండ్ కు అద్దం పడుతోంది. జనవరి 1న 10 గ్రాముల బంగారం ధర రూ.79,390 ఉంది. ఇప్పుడది రూ.5,510 మేర పెరిగింది. కాగా, బడ్జెట్ లో దిగుమతి సుంకం పెంచుతారని భావిస్తున్నారు. దాంతో బంగారం ధర పెరుగుతుందన్న అంచనాలతోనే కొనుగోళ్లు ఊపందుకున్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. డాలర్ తో పోల్చితే రూపాయి విలువ బలహీనంగా ఉండడం కూడా బంగారం ధరకు రెక్కలు రావడానికి కారణమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.








# పూర్ణాహుతి హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 31 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారి శాలలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందఠరేగా పూరా?హుతి హోమం నిర్వహించారు శుక్రవారం ఆళ్లగడ్డ ఆర్యవైశ్య సంఘం సభ్యులు.అమ్మవారి శాల ప్రెసిడెంట్ దేవి శెట్టి హరి. వైస్ ప్రెసిడెంట్ శివ చరణ్. గుండా ప్రదీప్ ప్రత్యేకంగా ఆహ్వానించారు ఈ సందఠరేగా అమ్మవారి శాల చేరుకున్న ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అమ్మవారి కి ప్రత్యేక పూజలు చేశారు పూరా?హుతి హోమంలో పాల్గొన్నారు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియకు ఆర్యవైశ్య సభ్యులు. ఘనంగా సన్మానించారు






# లక్ష డప్పులు..వేయి గొంతుకల కార్యక్రమా జయప్రదం పై ఎమ్మార్పీఎస్ చైతన్య ర్యాలీ.




**జూపాడు బంగ్లా జనవరి 31 పల్లె వెలుగు** ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ మహానగరం నందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే లక్ష డబ్బులు వేయి గొంతుకల కార్యక్రమా జయప్రదం పై శుక్రవారం జూపాడుబంగ్లా మండల పరిధిలోని 80 బన్నూరు గ్రామంలో నియోజవర్గ ఎమ్మార్పీఎస్ సమన్వయకర్త కె.వి రమణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు విజ్జి మాదిగ, ప్రేమ్ రాజ్ మాదిగల ఆధ్వర్యంలో చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఈ సందఠరేగా బన్నూరు గ్రామంలో ఎస్సీ మాదిగ కాలనీలో వీధుల వెంట డప్పుల దరువుతో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని నినాదాలు ఇస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాదిగల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందక ృష? మాదిగ నాయకత్వంలో చేసిన ఉద్యమ ఫలితంగా భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ న్యాయమైనదిగా తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. వర్గీకరణ అమలు చేసే బాధ్యత రాష్ట్రాలకు కల్పించడం హర్షించదగిన విషయంగా వారు పేర్కొన్నారు. కానీ రాష్ట్రాలలో ప్రభుత్వాలు సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ పట్ల ఇచ్చిన తీర్పును అమలు చేయడంలో నిర్లక్ష్య వహించడం తగదన్నారు. ఇకనైనా ఎస్సీలలో సామాజిక న్యాయం జరగాలంటే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించి రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ తో ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ మహానగరంలో లక్ష డబ్బులు వేయి గొంతుకల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్న అన్నారు. ఈ కార్యక్రమానికి మాదిగ జాతి ప్రజలు డప్పుల తో తల్లి వచ్చి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రామక ృష?, బ్యాండ్ వెంకటేశ్వర్లు, బోల్లెద్దుల ఏసన్న, పగడం నాగరాజు, కే అశోక్, నాగరాజు, రాము, బన్నూరు ఎంఆర్పిఎస్ క నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుంభమేళా రద్దీ... కాశీలో ఫిబ్రవరి 5 వరకు గంగాహారతి నిలిపివేత

**కుంభమేళాకు తరలివస్తున్న భక్తులు**

**భక్తులతో కిటకిటలాడుతున్న వారణాసి**

**అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గంగాహారతి నిలిపివేస్తున్నట్లు వెల్లడి**

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ కుంభమేళాకు భక్తులు తండోపతండాలుగా తరలి వస్తున్నారు. నిత్యం కోట్లాది మంది భక్తులు పుణ్యస్నానమాచరిస్తున్నారు. కాశీలోనూ రద్దీ పెరిగింది. వారణాసి ఘాట్‌ల వద్ద రద్దీ కనిపిస్తుండటంతో కొన్ని రోజుల పాటు ఇక్కడ గంగాహారతి కార్యక్రమాన్ని నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. భక్తుల రద్దీ ద ృష్ట్యా వారణాసిలోని దశాశ్వమేధ్, శీత్ల, అస్సీ తదితర ఘాట్‌లలో నిర్వహించే గంగాహారతిని ఫిబ్రవరి 5 వరకు నిలిపివేస్తున్నామని తెలిపారు. స్థానిక ప్రజలు అవసరమైతే తప్ప ఇళ్లలో నుంచి బయటకు రావొద్దని విజ్ఞప్తి చేశారు. ఘాట్‌ల వద్ద ప్రమాదాలు జరగకుండా ఈ చర్యలు తీసుకుంటున్నామని పోలీస్ కమిషనర్ మోహిత్ అగర్వాల్ అన్నారు. ప్రయాగ్‌రాజ్‌కు వచ్చిన భక్తులు వారణాసికి పెద్దసంఖ్యలో వస్తున్నారని, దీంతో కొంతమంది వారణాసి, బనారస్ రైల్వే స్టేషన్‌లలో చిక్కుకుపోయారని అధికారులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా బలగాలు నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మౌని అమావాస్య రోజున కాశీలో భక్తుల రద్దీ పెరిగిందని, వారి సంఖ్య తగ్గేవరకూ ఎవరూ వారణాసికి రావొద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు.




# వెయిట్ లిఫ్టర్ నీలం రాజుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ అభినందనలు

**ఉత్తరాఖండ్ లో 38వ జాతీయ క్రీడలు**


**వెయిట్ లిఫ్టింగ్ లో 67 కిలోల కేటగిరీలో నీలం రాజుకు గోల్డ్ మెడల్**

**రాష్ట్రాన్ని గర్వించేలా చేశావంటూ సీఎం చంద్రబాబు ట్వీట్**



ఉత్తరాఖండ్ లో జరుగుతున్న జాతీయ క్రీడల్లో ఏపీ వెయిట్ లిఫ్టర్ నీలం రాజు పసిడి పతకంతో సత్తా చాటాడు. దీనిపై సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. “38వ జాతీయ క్రీడల్లో వెయిట్ లిఫ్టింగ్ క్రీడాంశం 67 కిలోల కేటగిరీలో గోల్డ్ మెడల్ గెలుచుకున్న ఏపీకి చెందిన కె. నీలం రాజుకు హ ృదయపూర్వక అభినందనలు. నీ అంకితభావం, కఠోర శ్రమ మన రాష్ట్రాన్ని గర్వించేలా చేశాయి. భవిష్యత్తులోనూ నువ్వు ఇలాంటి విజయాలు మరెన్నో అందుకోవాలని ఆకాంక్షిస్తున్నాను” అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.అటు, మంత్రి నారా లోకేశ్ కూడా నీలం రాజు పసిడి ప్రదర్శన పట్ల స్పందించారు. ఏపీకి చెందిన నీలం రాజు జాతీయ క్రీడల్లో స్వర?ం గెలవడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. ఉత్తరాఖండ్ లో జరుగుతున్న జాతీయ క్రీడల్లో వెయిట్ లిఫ్టింగ్ 67 కిలోల కేటగిరీలో నీలం రాజు పసిడి గెలిచాడని వెల్లడించారు. ఏపీ నుంచి వెలుగు చూస్తున్న ప్రతిభకు ఇది నిజమైన నిదర్శనం అని, ఇలాగే రాణిస్తుండాలని కోరుకుంటున్నామని లోకేశ్ పేర్కొన్నారు.

# ధరణి కష్టాలకు ‘భూభారతి’తో చెల్లు!




కొత్త రెవెన్యూ చట్టం ‘భూ భారతి’తో రెవెన్యూ రికార్డుల నిర్వహణలో అనేక మార్పులు రానున్నాయి. రాష్ట్రంలోని ప్రతి భూ కమతానికి ఆధార్ తరహాలో ‘భూదార్’ నంబర్‌ను కూడా కేటాయించనున్నారు. భూ క్రయవిక్రయాలు జరిపే సమయంలో ముందుగా ఆ భూమిని సర్వే చేయించాలి. ఆ తర్వాతే రిజిస్ట్రేషన్ జరుగుతుంది. భూభారతి రూల్స్‌ను సైతం ప్రభుత్వం రెవెన్యూ నిపుణుల అభిప్రాయాల మేరకు రూపొందిస్తే ఈ చట్టం పరిపూర?ం కానుంది. చరిత్రలో గొప్ప భూ చట్టంగా మిగిలిపోనుంది. అదుతేం, బ్రహ్మాండం అని ప్రచారం చేసిన ‘ధరణి’ రాకతో రైతులకు ఏం మాత్రం ప్రయోజనం కలగకపోగా సరికొత్తగా భూ సమస్యలు పుట్టుకొచ్చాయి. రేవంత్‌రెడ్డి సర్కార్ వచ్చిన కొత్తలోనే ధరణితో రైతులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకునేందుకు కమిటీని ఏర్పాటు చేసి సమగ్ర అధ్యయనం చేసింది. కొత్త ఆర్వోఆర్ చట్టం తెస్తే తప్ప ధరణి దారిద్ర్యానికి చెక్ పడదని భావించింది. దీంతోనే ఆర్వోఆర్ చట్టం -2024 ‘భూభారతి’కి బీజం పడింది. గత ప్రభుత్వం భూ సమస్యలను పరిష్కరిస్తామంటూ భూ రికార్డుల ప్రక్షాళన చేపట్టింది. ఈ సమయంలో రెవెన్యూ ఉద్యోగులకు సరైన సమయం ఇవ్వలేదు. దీంతో మొక్కుబడిగా భూ రికార్డుల ప్రక్షాళన జరిగింది. అదే సమయంలో రకరకాల సాకులతో లక్షలాది ఎకరాల భూములను పార్ట్-%--%బి కింద పెట్టారు. వీరికి గతంలో పట్టాదారు పాస్ పుస్తకాలున్నా కొత్త పుస్తకాలు జారీ చేయలేదు. చివరకు ఈ భూముల వివరాలను ధరణి పోర్టల్‌లో నమోదు కూడా చేయలేదు. ధరణి రాకతో లక్షలాది మంది రైతులు ఉన్న హక్కులను కోల్పోయారు. వివిధ రకాల సాకులతో ఏకంగా 18.45 లక్షల భూమిని రికార్డుల్లోకి ఎక్కించలేదు. గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలోనే పరిష్కారం కావాల్సిన భూ సమస్యలను హైదరాబాద్‌లోని సీసీఎల్ఏ వరకు తెచ్చారు. రెవెన్యూ కోర్టులను ఎత్తేశారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేకంగా ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేస్తామని చేయకపోగా, జిల్లా స్థాయిలోనే మమ అనిపించి ఏ ఒక్కరికీ న్యాయం చేయకుండానే సివిల్ కోర్టులను ఆశ్రయించాలని సెలవిచ్చారు. భూ సమస్యలుంటే ధరణి పోర్టల్‌కు దరఖాస్తు చేసుకుంటే పరిష్కారం చేస్తామంటూ ఉచిత ప్రకటనలు నాటి ప్రభుత్వ పెద్దలే చేశారు. దరఖాస్తు రుసుంగా వేలకు వేల రూపాయలు వసూలు చేశారు. ఈ విధంగా చేసినా ఏ ఒక దరఖాస్తునూ ధరణి పరిష్కరించలేదు. మాడ్యూల్స్ పేరుతో సుమారు నాలుగేళ్లు ఊరిస్తూ రైతులను కష్టాలకు గురి చేస్తూ వచ్చారు. రాష్ట్రంలో భూ సమస్యలు పరిష్కారం కావాలంటే కొత్త ఆర్వోఆర్ చట్టంతోనే సాధ్యమని సీఎం రేవంత్‌రెడ్డి భావించారు. రెవెన్యూ అధికారులకు అధికారాలు ఇస్తూ, రైతులకు భూములపై హక్కులు కల్పిస్తూ, భూ సమస్యల పరిష్కరించేందుకు ఆర్వోఆర్ చట్టం%--%-2024 భూభారతి తేవాలని ప్రభుత్వం నిర?యించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అసెంబ్లీలో ముందుగా ఈ చట్టానికి సంబంధించిన ముసాయిదాను ప్రవేశపెట్టారు. ఇదే ముసాయిదాపై తొలిసారిగా చరిత్రలో నిలిచిపోయే విధంగా వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలను సైతం తీసుకున్నారు. వీటన్నింటి క్రోడీకరణ తర్వాతనే భూ భారతి బిల్లు%--%-2024ను శాసనసభ, శాసనమండలిలో ప్రవేశపెట్టి ఆమోదం పొందారు. గవర్నర్ ఆమోదం సైతం ఇటీవలనే లభించింది. ధరణి పోర్టల్ బాధ్యతలను గత ప్రభుత్వం విదేశీ సంస్థ టెర్రాసిస్‌కు ఇచ్చింది. విదేశీ సంస్థ చేతిలో మన రాష్ట్రంకు సంబంధించిన విలువైన భూములను పెట్టడం సరైన పద్ధతి కాదనేది మొదటి నుంచీ ఉన్న విమర్శ. టెర్రాసిస్ కాంట్రాక్టు గడువు గత ఏడాది డిసెంబరు 31తో ముగిసింది. వెనువెంటనే రేవంత్ సర్కార్ పోర్టల్ బాధ్యతలను నేషనల్ ఇనార్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ)కి అప్పగించింది. ఈ విధంగా ధరణితో పాటు టెర్రాసిస్‌కు కూడా ప్రభుత్వం మంగళం పాడింది. కొత్త రెవెన్యూ చట్టం ‘భూ భారతి’తో రాష్ట్రంలో భూ సమస్యలకు చెక్ పడనుంది. ఇదే కాకుండా రెవెన్యూ రికార్డుల నిర్వహణలో అనేక మార్పులు రానున్నాయి. రాష్ట్రంలోని ప్రతి భూ కమతానికి ఆధార్ తరహాలో ‘భూదార్’ నంబర్‌ను కూడా కేటాయించనున్నారు. భూ క్రయవిక్రయాలు జరిపే సమయంలో ముందుగా ఆ భూమిని సర్వే చేయించాలి. ఆ తర్వాతే రిజిస్ట్రేషన్ జరుగుతుంది. క్రయవిక్రయాల సమయంలో రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక మ్యుటేషన్ కూడా పూర్తవుతుంది. కానీ, వారసత్వంగా జరిగే భూముల బదిలీ (ఫౌతీ)లో కొత్త నిబంధన తీసుకొచ్చారు. తహశీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ జరిగినా, మ్యుటేషన్ చేసే అధికారాన్ని మాత్రం ఆర్డీవోకు అప్పగించారు. నిరీ?త కాలంపాటు (30 రోజులు) మ్యుటేషన్ చేయకుండా నిలిపివేస్తారు. ఆ లోగా ఆ భూమిపై ఎలాంటి ఫిర్యాదులు రాకపోతే ప్రక్రియ పూర్తి చేస్తారు. కోర్టు ద్వారా వచ్చే, ఓఆర్సీ, 38- ఈ తదితర మొత్తం 14 రకాల భూమి హక్కులపై మ్యుటేషన్ అధికారాలను ఆర్డీవోకు ఇవ్వడం జరిగింది. ధరణి పోర్టల్‌లో మొత్తం 33 మాడ్యూళ్లు ఉండగా భూభారతిలో వాటిని 6కు తగ్గించనున్నారు. ప్రస్తుతం భూమి పట్టాలో కేవలం రైతు పేరు మాత్రమే ఉండగా ఇకపై అనుభవదారు (కాస్తు) కాలమ్ సహా మొత్తం 11 కాలములు ఉంటాయి. పార్ట్%--%-బీ కేసులు పరిష్కారమైనవారి వివరాలను భూ రికార్డుల్లో ఎక్కించి, పాస్ బుక్ ఇచ్చేలా మార్పులు చేశారు. తహశీల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్లకు అధికారం ఇచ్చారు. జిల్లా స్థాయిలోనే భూసమస్యలు పరిష్కారం అయ్యే వ్యవస్థ అందుబాటులోకి రానుంది. జిల్లా స్థాయిలోనే ట్రిబ్యునళ్లను సైతం ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. వీటితో కోర్టులపై ఒత్తిడి కూడా తగ్గనుంది. ధరణి ముసుగులో గత పాలకులు రెవెన్యూలో గ్రామ స్థాయిలో పనిచేసే వీఆర్ఓ వ్యవస్థను రద్దు చేశారు. కొత్త రెవెన్యూ చట్టంతో ప్రజలకు క్షేత్ర స్థాయిలో సేవలు అందించేందుకు గ్రామానికో రెవెన్యూ అధికారి రాబోతున్నారు. గత ప్రభుత్వం ఆర్వోఆర్ చట్టం%--%-2020 ద్వారా ధరణి పోర్టల్‌ను తెచ్చింది. కానీ చట్టానికి సంబంధించిన రూల్స్‌ను మాత్రం తేలేదు. ఆర్వోఆర్ చట్టం -2024కు భూభారతికి రూల్స్‌ను కేవలం మూడు నెలల్లోనే అందుబాటులోకి తెస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ప్రకటించిన దాని ప్రకారం రూల్స్ అనేవి ఆచరణాత్మకంగా ఉండేలా ఉండాలి. చట్టానికి రూల్సే ప్రాణం. వీటిని సైతం ప్రభుత్వం రెవెన్యూ నిపుణుల అభిప్రాయాల మేరకు రూపొందిస్తే భూ భారతి చట్టం పరిపూర?ం కానుంది. చరిత్రలో గొప్ప భూ చట్టంగా మిగిలిపోనుంది

# ఫిబ్రవరి 2న పుంగనూరు నియోజకవర్గంలో జనసేన బహిరంగ సభ

**‘జనంలోకి జనసేన’ సభ**

**సోమల గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానంలో సభ**

**ముఖ్య అతిథిగా నాగబాబు**

చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో ఫిబ్రవరి 2న ‘జనంలోకి జనసేన’ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ భారీ బహిరంగ సభకు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. నియోజకవర్గంలోని సోమల మండలం కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్ లో ఈ సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో నాగబాబుతో పాటు తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, జనసేన చిత్తూరు జిల్లా ముఖ్య నాయకులు పాల్గొననున్నారు.



# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం కార్యక్రమాలలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు





అనంతరం ఆలయ ఆశీర్వచనం మండపం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఆలయ వేద పండితులు శేష వస్త్రాన్ని కప్పి, మంత్రోఛరేణలతో ఆశీర్వచనాలు పలుకుగా, దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్ అమ్మవారి ప్రతిమను, ప్రసాదాలను అందజేశారు. తదుపరి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెూమగుండం నందు పంచ ద్రవ్యాలను హెూమగుండంలో ఉంచి అమ్మవారికి నమస్కరించారు. ఇరుముడి సమర్పించిన భక్తులకు, ప్రజలకు ముఖ్యమంత్రి అభివాదాలు తెలియజేస్తూ క ృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పెనుగొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాంతి ధామ్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి సందర్శించారు. ఆర్యవైశ్యల ఆరాధ్య దైవం 90 అడుగుల వాసవి మాత పంచలోహ విగ్రహంను దర్శించుకున్నారు. మరకత శిలతో చేసిన అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడును ఆలయ పూజారులు పూర?కుంభంతో స్వాగతం పలికారు. శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి వాసవి శాంతి ధామ్ లో మెడిటేషన్ (యోగ) సెంటర్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు భూమి పూజ కార్యక్రమం చేశారు. వేద పండితుల ఆశీర్వచనంతో ద ృశ్యాలువాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీ వాసవి మాత శాంతి ధామ్ ట్రస్ట్ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ అమ్మవారికి నేడు పట్టు వస్త్రాలను సమర్పించుకోవడం పూర్వజన్మ సుక ృతంగా భావిస్తున్నాను అన్నారు. వైశ్యుల ఆరాధ్య దైవమైన శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, రానున్న కాలంలో ఈ దేవాలయం ఇంకా ప్రసిద్ధి చెందుతుందన్నారు. ఆర్యవైశ్యుల స్త్రీల ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన వాసవి కన్యకా పరమేశ్వరి ఆశీర్వాదాలు పొందడం చాలా సంతోషంగా ఉందన్నారు. తల్లి ఆశీస్సులు అందరికీ కలగాలని, అహింసకు, ధర్మనిరతికి, శాంతి, సంపదలకు, రక్షణకు అమ్మవారి ఆశీస్సులు మెండుగా లభిస్తాయన్నారు. దేశం మొత్తంలో వైశు ్యలు పూజించే ఏకైక అమ్మవారు శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు అని తెలిపారు. 2,006 సంవత్సరాల క్రితం అమ్మవారి చరిత్రను భక్తులకు తెలియపరిచారు. వైశ్యులు వ్యాపారాలు చేసి, ఉన్నదానిలో పొదుపు చేసుకునే గొప్ప వ్యక్తులుగా ఆనాటి నుండే పేరు గడించారన్నారు. అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలకు మెండుగా కలగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర భారీ నీటిపారుదల జల వనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు, రాష్ట్ర పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి టి.జి భరత్, ఏ పీ ఐ ఐ సీ చైర్మన్ మంతెన రామరాజు, ఏపీ ఏఎస్ సిపిసి చైర్మన్ పీతల సుజాత, రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ఆచంట. నియోజకవర్గం శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, జగ్గంపేట ఎమ్మెల్యే శ్రీ రామ రాజగోపాల్, దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్ కే.సుబ్బారావు, జిల్లా దేవాదాయ శాఖ అధికారి ఈ.వీ. సుబ్బారావు, వాసవి అమ్మవారి శాంతి ధామ్ అధ్యక్షులు పి ఎన్. గోవిందరాజు, కార్యదర్శి కె ఆర్ క ృష?, సెక్రటరీ కోట్ల రాజా, మాజీ ఎమ్మెల్యేలు అంబికా క ృష?, బంగారు ఉషారాణి, బండారు మాధవ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, పెద్ద ఎత్తున ఆర్యవైశ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# రాత్రికి రాత్రే అన్నీ జరిగిపోతాయని చెప్పడంలేదు: సీఎం చంద్రబాబు

**కూటమి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్**

**త్వరలో ఎమ్మెల్సీ ఎన్నికలు... నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం**

**రాజేంద్రప్రసాద్, రాజశేఖర్ లను భారీ మెజారిటీతో గెలిపించాలని సూచన**




సీఎం చంద్రబాబు కూటమి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. త్వరలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనుండడంతో, ఈ ఎన్నికలపై చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. కూటమి బలపరుస్తున్న అభ్యర్థులు రాజశేఖర్, రాజేంద్రప్రసాద్ లను భారీ మెజారిటీ గెలిపించాలని తెలిపారు. ఏ ఎన్నిక వచ్చినా అధికార పక్షం గెలిచినప్పుడే రాష్ట్రంలో సుస్థిరపాలన ఉంటుందని చంద్రబాబు స్పష్టం చేశారు. కొత్తగా వచ్చిన నేతలు మరింత చిత్తశుద్ధితో పనిచేయాలని ఉద్బోధించారు. ఇచ్చిన హామీలపై క ృషి చేయాల్సిన అవసరం ఉందని, అయితే రాత్రికి రాత్రే అన్నీ జరిగిపోతాయని మనం చెప్పడంలేదని నేతలతో అన్నారు. ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చుకుంటూనే హామీలు అమలు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో ఏం జరిగిందో అందరికీ తెలుసని, గాడి తప్పిన వ్యవస్థలను ఇప్పుడు చక్కదిద్దుతున్నామని చెప్పారు. త్వరలోనే 16,347 టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు.


# వైసీపీ సభ్యత్వానికి, పార్టీ పదవులకు నా రాజీనామాను ఇవాళ జగన్ గారికి పంపించాను: విజయసాయిరెడ్డి

**రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు ఇటీవల ప్రకటించిన విజయసాయి**

**కొన్నిరోజుల కిందట రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా**

**నేడు ఎక్స్ వేదికగా స్పందించిన విజయసాయి**

**2029లో జగన్ మరోసారి సీఎం కావాలని ఆకాంక్ష**




ఇటీవల రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించి, రాజ్యసభ సభ్యత్వానికి కూడా రాజీనామా చేయడం ద్వారా విజయసాయిరెడ్డి సంచలనం స ృష్టించడం తెలిసిందే. తన రాజీనామా లేఖను వైసీపీ అధినేత జగన్ కు ఇవాళ పంపించారు. జగన్ ఇవాళ లండన్ నుంచి బెంగళూరు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో, విజయసాయిరెడ్డి సోషల్ మీడియాలో స్పందించారు. వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి, పార్టీ పదవులకు ఈ రోజు నా రాజీనామాను పార్టీ అధ్యక్షుడు జగన్ గారికి పంపించాను అంటూ ట్వీట్ చేశారు. 2029 ఎన్నికల్లో జగన్ గారు భారీ మెజారిటీతో మరోసారి సీఎం కావాలని నిండు మనసుతో కోరుకుంటున్నానని తెలిపారు. "నా రాజకీయ ప్రస్థానంలో అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ క ృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నా. శత్రుత్వాలకు, అపార్థాలకు అవకాశం ఇవ్వని విధంగా జీవించాలని వ్యవసాయ ప్రపంచంలో మరో ప్రస్థానాన్ని ప్రారంభించాను" అని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

# వ్యవసాయ యాంత్రీకరణకు చేయూత

## సబ్సిడీపై రైతులకు వ్యవసాయ యంత్రాలు, పరికరాలు

## ఆరేళ్ల విరామం తర్వాత ప్రథకం పునరుద్ధరణ

## సన్న, చిన్నకారు రైతుల్లో ఆనందం



**మోత్కూరు,** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తీపికబురు చెప్పింది. ఆరేళ్ల క్రితం నిలిచిన వ్యవసాయ యాంత్రీకరణను పునఃరుద్ధరిస్తున్నట్లు ప్రకటించింది. రైతులకు వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు 50శాతం సబ్సిడీపై ఇవ్వనుంది. అందుకు వ్యవసాయ యం త్రాల డీలర్లు, పరికరాలు తయారీదారుల నుంచి టెండర్లు ఆహ్వానించింది. టెండర్లలో పాల్గొనే కంపెనీ యజమానులు, డీలర్లకు అవగాహన కల్పిం చేందుకు జనవరి 30న వ్యవసాయ శాఖ కమిషనరేట్‌లో సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరిలో టెండర్లు, ఒప్పందం పూర్తిచేసి, మార్చి 15వ తేదీ లోపు రైతులకు యంత్రాలు, పరికరాలు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఉన్నట్టు తెలిసింది. ఈ పథకంతో రైతులకు ముఖ్యంగా సన్న, చిన్నకారు రైతులకు మేలు చేకూరనుంది.

**వ్యవసాయ యాంత్రీకరణలో కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యం**

వ్యవసాయ యాంత్రీకరణకు కేంద్రప్రభుత్వం 60శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40శాతం సమకూర్చుతున్నట్టు చెబుతున్నారు. ఈ ఏడాది(2024-25) వ్యవ సాయ యాంత్రీకరణకు రూ.50కోట్లు కేటాయించినట్లు చెబుతున్నారు. మార్చి 15వ తేదీ లోగా రైతులకు యంత్రాలు, పరికరాలు అందించి యూ సీలు (యుటిలైజేషన్ సర్టిఫికెట్లు కేంద్రానికి సమర్పించి, వచ్చే ఏడాదిలో మరిన్ని ఎక్కువ నిధులు అడగాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ఉందని చెబుతున్నారు. మార్చిలోగా యాంత్రీకరణకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు వినియోగించుకోంటే తిరిగి వెళ్తాయని డీలర్ల సమావేశంలో అధికారులు వెల్లడించినట్టు సమాచారం.

**రైతుల్లో ఆనందం** గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2018నుంచి యంత్రలక్ష్మీ పథకాన్ని నిలిపి వేయగా, సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తాజాగా వ్యవ సాయ యాంత్రీక రణను పునఃరుద్ధరిస్తున్నట్టు ప్రకటించడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవు తోంది. రోజురోజుకు శ్రమశక్తి తగ్గి కూలీల కొరత రైతులను వేధిస్తోంది. 12 ఏళ్ల క్రితంతో పోల్చితే యంత్రాల వినియోగం బాగా పెరిగింది. యంత్రాలు, పనిముట్ల ధరలూ బాగానే పెరిగాయి. యంత్రాల వినియోగంతో రైతులకు శ్రమ తగ్గడంతో పాటు, తక్కువ సమయంలో పని పూర్తవు తున్నది. బహిరంగ మార్కెట్లో ట్రాక్టర్ ధర(కంపెనీ బట్టి) రూ.ఏడు లక్షల నుంచి రూ.8లక్షలు ఉంది. రోటవేటర్ రూ.1.50లక్షలు, కల్టివేటర్ సుమారు రూ.28 వేలు, కేజ్ వీల్స్(ఆఫ్ వీల్స్), రూ.19 వేలు, ఫ్లౌ రూ.38వేలు, పవర్ స్ప్రేయర్ రూ.15 వేలు ఉంటుంది. రైతులు అంత డబ్బు పెట్టి కొనలేకపోతున్నారు. యంత్రాలు, పరికరాలు అద్దెకు తెచ్చుకుని రైతులు పనులు చేసుకుంటున్నారు. ప్రభుత్వం 50 శాతం సబ్సిడీపై యంత్రాలు, పనిముట్లు ఇస్తే సగం ధరకు వస్తున్నందున కొనుక్కొని వినియోగించుకోగలుగుతామని రైతులు పేర్కొంటున్నారు.

**ఉమ్మడి జిల్లాకు రూ.3కోట్ల విలువైన పరికరాలు**

ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా యాంత్రీకరణకు రూ.50 కోట్లు కేటాయిం చడంతో జిల్లాకో రూ. కోటి చొప్పున ఉమ్మడి నల్లగొండ జిల్లాకు రూ.మూడు కోట్లు, జిల్లా మంత్రులు చొరవ తీసుకుంటే రూ.3.50కోట్ల విలువ కలిగిన యంత్రాలు, పరికరాలు వస్తాయంటున్నారు. ట్రాక్టర్లు ఇస్తే నిధుల ఎక్కువగా వాటికే వెళుతాయని నియోజకవర్గానికి ఒక ట్రాక్టర్ చొప్పున ఇచ్చి, మిగితా పరికరాలు ఇవ్వాలని ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

**పెరగనున్న యంత్రాల వినియోగం** కూలీల కొరత కారణంగా వ్యవసాయ రంగంలో యంత్రాల వినియోగం పెరుగుతోంది. మొదట్లో రైతులు పంటలపై చేతి పంపుతో క్రిమి సంహాకర మందులు పిచికారీ చేసేవారు. ఆ తర్వాత పవర్ స్ప్రేయర్లతో పిచి కారీ చేస్తున్నారు. ఇప్పుడు డ్రోన్లు వాడుతున్నారు. వరి కోత యంత్రాలతో వరి కోసిన తర్వాత గడ్డి కూలీలతో ఎదిరించి తీసుకెళ్లి గడ్డివాము వేసేవారు. ఇప్పుడు కట్టలు కట్టే యంత్రాలో గడ్డి కట్టలు కట్టిస్తున్నారు. బండ్ ఫోర్మర్లతో పొలం గట్లు వేస్తున్నారు. ఇలా సాంకేతిక పరిజ్ఞానం పెరగడ ంతో రైతులు శ్రమ, ఖర్చు తగ్గించుకోవడానికి ఆధునిక యంత్రాలను ఎక్కువగా వాడుతున్నారు. కాని యంత్రాలు, పరికరాలు రేట్లు అధి కంగా ఉండడంతో పూర్తి ధర రైతులు పూర్తి ధర చెల్లించి కొనలేక పోతున్నారు. ప్రభుత్వం ట్రాక్టర్లు, డ్రోన్లతో పాటు 20రకాల సాగు పరికరాలు సబ్సిడీపై ఇవ్వాలని నిర?యించింది. అందుకు ట్రాక్టర్లు, పనిముట్ల తయారీ కంపె నీలతో రేట్లు, సరఫరా ఒప్పందం కుదుర్చుకోవడానికి టెండర్లు పిలి చింది. టెండర్లు వేయడానికి ఫిబ్రవరి 7వ తేదీ వరకు గడువు ఇచ్చింది. వాటి తయారుదారులు, డీలర్లతో జనవరి 30న హైదరాబాద్‌లోని వ్యవసాయ కమిషనరేట్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి టెండర్లు వేసే విషయంలో అవగాహన కల్పిం చారు. రేటు నిర?యించాక మార్చి 15వ తేదీ లోపు యంత్రాలు, పరికరాలు రైతులు అందించాల్సి ఉంటుందని అధి కారులు వారికి చెప్పినట్టు సమాచారం. ట్రాక్టర్లు, డ్రోన్లతో పాటు కల్టివేటర్, ఫ్లవ్, రోట వేటర్లు, గడ్డికట్టే యంత్రాలు, భూమిపై గడ్డిని తొలగించే బుష్‌కట్టర్లు, పొలం గట్లు వేసే బండ్ ఫోర్మర్లు, పవర్ వీడర్స్, మొక్కజొన్న గింజలు తీసే యంత్రాలు, పవర్ టిల్లర్లు, పవర్ స్ప్రేయర్లు, పంపుసెట్లను 50 శాతం సబ్సిడీపై ఇవ్వనున్నారు.

**2018లో నిలిచిన సబ్సిడీ పథకం** గతంలో కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు వ్యవసాయ రంగంలో యాం త్రీకరణను ప్రోత్స హించేందుకు, పూర్తి ధర చెల్లించి కొనలేని రైతులను ఆదుకోవడానికి 50శాతం సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు, పవర్ స్ప్రేయర్లు, చేతి పంపులు, ఇతర వ్యవసాయ పనిముట్లు ఇచ్చేవి. 2014లో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక కేవలం ట్రాక్టర్లు మాత్రమే 50 శాతం సబ్సి డీపై ఇచ్చింది. అవి కూడా అప్పటి అధికార పార్టీ వారికే దక్కాయన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. 2018లో రెండోసారి అధికారంలోకి వచ్చాక ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై ఇవ్వకుండా పూర్తిగా నిలిపి వేశారు. తగినంత ఆర్థిక స్థోమత లేని రైతులు పూర్తి డబ్బు చెల్లించి కొనలేకపోయారు.

**రైతులకు ఉపయోగంగా ఉంటుంది** గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2018 నుంచి యంత్రాలు, వ్యవసాయ పరికరాలపై సబ్సిడీ ఎత్తేయడంతో పేద, మధ్య తరగతి రైతులు పూర్తి ధర చెల్లించి కొనలేక ఇబ్బంది పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం యాంత్రీకరణ పథకాన్ని పున ఃరుద్ధరించడం మంచి నిర?యం. రైతులకు ఎంతో ఉప యోగంగా ఉంటుంది. రాష్ట్రవ్యాప్తంగా ఇవ్వాలని నిర?యించిన యూనిట్లు తక్కువగా ఉన్నాయి. యూనిట్ల సంఖ్య పెంచాలి.

## ఏపీ నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన హరీశ్ కుమార్ గుప్తా

ఏపీ కొత్త డీజీపీగా హరీశ్ కుమార్ గుప్తా నేడు బాధ్యతలు స్వీకరించారు. ఇవాళ కుటుంబ సభ్యులతో కలిసి తన ఛాంబర్ లోకి ప్రవేశించిన ఆయన, లాంఛనంగా బాధ్యతలు చేపట్టారు. నూతన డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాకు పోలీసు ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సీనియర్ ఐపీఎస్ అధికారి ద్వారకా తిరుమలరావును డీజీపీగా నియమించింది. ఆయన పదవీకాలం నేటితో ముగిసింది. ఇవాళ ఆయనకు పోలీసు శాఖ ఘనంగా వీడ్కోలు పలికింది.




# గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసు... సుప్రీంకోర్టులో వైసీపీ నేతలకు తీవ్ర నిరాశ

**గత ప్రభుత్వ హయాంలో గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి**

**వల్లభనేని వంశీ అనుచరుల అరెస్ట్**

**వంశీపైనా ఆరోపణలు**

**ముందస్తు బెయిల్ కోసం నిందితుల ప్రయత్నాలు**

**హైకోర్టు ఉత్తర్వుల్లో తాము జోక్యం చేసుకోలేమన్న సుప్రీంకోర్టు**

గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో నిందితులుగా ఉన్న వైసీపీ నేతలకు సుప్రీంకోర్టులో తీవ్ర నిరాశ ఎదురైంది. హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ కేసులో వైసీపీ నేతలు గతంలో ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, కింది కోర్టుకు వెళ్లాలని ఆదేశిస్తూ, వారి బెయిల్ పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. దాంతో, హైకోర్టు ఉత్తర్వులపై 33 మంది నిందితులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వారి పిటిషన్లపై విచారణ చేపట్టిన సుప్రీం ధర్మాసనం... ఈ కేసులో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. హైకోర్టు చెప్పినట్టే నిందితులు ట్రయల్ కోర్టుకు వెళ్లాలని అత్యున్నత న్యాయస్థానం సూచించింది. అయితే వైసీపీ నేతలకు కొద్ది మేరకు ఊరట కలిగిస్తూ... ట్రయల్ కోర్టుకు వెళ్లేందుకు రెండు వారాల గడువు ఇచ్చింది. రెండు వారాల వరకు తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ కేసు మెరిట్స్ లోకి తాము వెళ్లడం లేదని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విక్రమ్ నాథ్ వెల్లడించారు. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అనుచరులను పోలీసులు అరెస్ట్ చేయడం తెలిసిందే. వంశీపైనా ఆరోపణలు ఉండడంతో ఆయన కూడా ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, సుప్రీంకోర్టు తీర్పు ప్రాధాన్యత సంతరించుకుంది.




printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com